**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:156 | మంగళవారం డిసెంబర్ 30 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




## బంగ్లాదేశ్ చొరబాటుదారులు ఎక్కడున్నా పంపించేస్తాం: అమిత్ షా

బంగ్లాదేశ్ చొరబాటుదారులు అస్సాంలోనే కాకుండా.. దేశంలో ఎక్కడున్నా పంపించేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. అస్సాంలో నిర్వహించిన బహిరంగ ర్యాలీలో పాల్గొన్న అమిత్‌షా మాట్లాడుతూ.. పొరుగు దేశం నుంచి రాష్ట్రంలోకి చొరబడిన బంగ్లాదేశీయులు ఇక్కడి ప్రజల సంస్కృతి, గుర్తింపులపై బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. పేజి 2లో

## రూ.3.7కోట్లు కాజేసి..! న్యాయమూర్తి అంటూ ఆన్‌లైన్‌లో విచారించి..



ముంబయి: డిజిటల్ అరెస్ట్.. ఈ మధ్య చాలా మందిని భయపెడుతోన్న తీవ్ర సమస్య ఇది. దీనిపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నప్పటికీ అనేక మంది ఈ తరహా సైబర్ మోసాల బారిన పడుతూనే ఉన్నారు. తాజాగా ముంబయిలోనూ మరో ఘటన వెలుగుచూసింది. డిజిటల్ అరెస్ట్ అంటూ ఓ మహిళను భయపెట్టిన కేటుగాళ్లు.. ఏకంగా సుప్రీంకోర్టు మాజీ సీజేఐ పేరు చెప్పి ఆన్‌లైన్‌లో నకిలీ విచారణ చేపట్టారు. పేజి 2లో

## తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

- ఉత్తర ద్వార దర్శనానికి భారీగా ఏర్పాట్లు
- క్యూలైన్లలో భక్తులకు అన్నప్రసాదాలు
- టోకెన్లు ఉన్నవారికే దర్శన భాగ్యం



మిగతాది 2లో

## విశాఖ పోర్టు డిప్యూటీ ఛైర్‌పర్సన్‌గా తొలి మహిళా ఐఏఎస్ నియామకం



మిగతాది 2లో

# జిల్లాల పునర్విభజనకు కేబినెట్ ఆమోదం



- కొత్తగా మదనపల్లె, మార్కాపురం, రంపచోడవరం జిల్లాలు
- రాష్ట్రంలోని 28కి పెరగనున్న జిల్లాల సంఖ్య
- మదనపల్లె కొత్త జిల్లాలో రాయచోటి విలీనం
- రాజంపేటను కడప జిల్లాకు కేటాయింపు
- రైల్వే కోడూరును తిరుపతి జిల్లాకు కేటాయింపు
- గూడూరును తిరుపతి నుంచి నెల్లూరులో విలీనం
- రాయచోటి మార్పుపై కన్నీరు పెట్టుకున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

అమరావతి,డిసెంబర్29: జిల్లాల ఏర్పాటు, పునర్విభజనలపై ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లాల పునర్విభజన ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రివర్గ నిర్ణయంతో కొత్తగా మదనపల్లె, మార్కాపురం, రంపచోడవరం జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. దీంతో రాష్ట్రంలోని జిల్లాల సంఖ్య 28కి పెరగనుంది. దీనికి సంబంధించి తుది గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. అన్నమయ్య జిల్లాలోని రాయచోటిని మదనపల్లె కొత్త జిల్లాకు, రాజంపేటను కడప జిల్లాకు, రైల్వే కోడూరును తిరుపతి జిల్లాకు, గూడూరును తిరుపతి జిల్లా నుంచి నెల్లూరులో కలిపే ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పేజి 2లో




## ప్రజాభీష్టం మేరకే జిల్లాల్లో మార్పులు..

## ఏపీ క్యాబినెట్ నిర్ణయాలు ఇవే..



అమరావతి: క్యాబినెట్‌లో 24 అంశాలను చర్చించి ఆమోదం తెలిపినట్లు ఆంధ్రప్రదేశ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయాలను మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్‌తో కలిసి అనగాని వెల్లడించారు. సాంఘిక సంక్షేమ శాఖలో రుణాలు తీసుకున్న వారికి ఉపశమనం కల్పించామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఆమోదించామన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లాల ఏర్పాటులో మార్పులు, చేర్పులు చేసినట్లు తెలిపారు. 9 జిల్లాల్లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదని.. 17 జిల్లాల్లో కొన్ని మార్పులు చేసినట్లు వెల్లడించారు. పేజి 2లో

## బోగస్ ఏజెంట్లను నమ్మి మోసపోవద్దు: మంత్రి పొన్నం



హైదరాబాద్: బోగస్ ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. పేజి 2లో

## సీఎం రేవంత్ తిట్లు నాకు దీవెనలు: కేటీఆర్



హైదరాబాద్: పాలమూరు-రంగారెడ్డి విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి రంధ్రాన్వేషణ వల్ల రాష్ట్రానికే నష్టమని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అనుమతులు ద ృష్టిలో ఉంచుకుని తాగునీటి పేరుతో పనులు చేశామని చెప్పారు. కేసీఆర్ చిత్తశుద్ధిని కాళేశ్వరం విషయంలో చూడాలన్నారు. మీడియాతో ఇష్టాగోష్ఠి‘లో కేటీఆర్ మాట్లాడారు. “రేవంత్‌రెడ్డి దోపిడీని అడుగడుగునా అడ్డుకుంటున్నందుకే దూషిస్తున్నారు. ఆయన తిట్లు నాకు దీవెనలు. నన్ను తిడితే పడతాను కానీ.. కేసీఆర్‌ను అంటే ఊరుకునేది లేదు. ఆయనకు మంచి పేరు వస్తుందనే పాలమూరు-రంగారెడ్డి పనులు చేయట్లేదు. కాల్వల కోసం పిలిచిన టెండర్లను రేవంత్ ప్రభుత్వం రద్దు చేసింది. గోదావరిలో నీటి హక్కుల కోసమే కాళేశ్వరం అదనపు టీఎంసీ పనులను కేసీఆర్ చేపట్టారు” అని కేటీఆర్ అన్నారు.

**నేతల బలం లేకున్నా సర్పంచ్‌లను గెలిపించుకున్నాం**

పార్టీని వదిలి వెళ్లిన నేతలను మళ్లీ తీసుకోవాల్సిన అవసరం లేదన్నది తన అభిప్రాయమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. “బీఆర్ఎస్‌ను కాదని భాజపాలోకి వెళ్లిన నేతల నియోజకవర్గాల్లో ఎన్ని సర్పంచ్ స్థానాలు గెలిచారో చూశాం కదా! నేతల బలం లేకున్నా మా కార్యకర్తలు సర్పంచ్‌లను గెలిపించుకున్నారు. పేజి 2లో

## ఎలమంచిలి వద్ద ప్రమాదంతో పలు రైళ్లు ఆలస్యం..

### హెల్ప్‌లైన్ నంబర్లివే..

విశాఖపట్నం: అనకాపల్లి జిల్లా ఎలమంచిలి వద్ద ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విశాఖ నుంచి విజయవాడ వైపు వెళ్లే పలు రైళ్లతో పాటు విశాఖకు రావాల్సిన మరికొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయి. విశాఖ నుంచి విజయవాడ వైపు వెళ్లాల్సిన ఉదయ్ ఎక్స్‌ప్రెస్, పూరీ-తిరుపతి, ఈస్ట్‌కోస్ట్, బెంగళూరు హంసఫర్, షాలిమార్-చర్లపల్లి(18045), విశాఖ-లింగంపల్లి (12805), పేజి 2లో



## ఉద్యోగుల గురించి హరీశ్‌రావు వ్యాఖ్యలు విడ్డూరం: మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్: తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలపై మాజీ మంత్రి హరీశ్‌రావు శాసనసభలో మాట్లాడారు. మొత్తం ఆరు డీఏలు పెండింగ్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలని కోరారు. పింఛన్ బకాయిలు రావట్లేదని 39 మంది విశ్రాంత ఉద్యోగులు మరణించారని హరీశ్‌రావు అన్నారు. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. ఉద్యోగుల గురించి హరీశ్‌రావు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఆయన వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. సభ్యుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుంటామన్నారు.

## ఆరావళిపై ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రం స్టే

### కొత్తకమిటీతో ఆరావాళిపై అధ్యయనానికి ఆదేశం

న్యూఢిల్లీ,డిసెంబర్29: ఆరావళి పర్వత శ్రేణుల్లో మైనింగ్ వివాదంపై సిజెఐ జస్టిస్ సూర్యకాంత నేతృత్వంలో సోమవారం విచారణ సందర్భంగా కీలక నిర్ణయం ప్రకటించింది. గతంలో ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కు తీసుకుంది. ఇటీవల ఆరావళి కొండలకు ఆమోదించిన నిర్వచనాలకు సంబంధించిన కొన్ని వివరణలు అవసరమని సుప్రీం కోర్టు సోమవారం పేర్కొంది, అదే సమయంలో ఈ అంశంపై గత నెలలో జారీ చేసిన తీర్పుపై స్టే విధించింది. గతంలో అధికారులతో కూడిన కమిటీ చేసిన సిఫార్సుల పర్యావరణ ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి నిపుణుల కమిటీ ఏర్పాటు చేస్తామని కోర్టు పేర్కొంది. ఆరావళి కొండల నిర్వచనంపై దాఖలైన సమస్యపై సుమోటో కేసులో కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. 100 మీటర్లలోపు ఎత్తు ఉన్న ఆరావళి పర్వతాల వద్ద మైనింగ్‌కు గతంలో అనుమతులు ఇచ్చింది సుప్రీంకోర్టు. తాజాగా గతంలో ఇచ్చిన ఆదేశాలపై స్టే విధిస్తూ నేడు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణపరంగా పలు రాష్ట్రాలకు రక్షణ కవచంగా ఉన్న ఆరావళి పర్వతాలపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిర్వచనానికి సుప్రీంకోర్టు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. అయితే ఈ కొత్త నిర్వచనం జాతీయస్థాయిలో దుమారం రేపుతోంది. ఈ క్రమంలో తాజాగా సుప్రీంకోర్టు స్పందించింది. గత నెల తాను ఇచ్చిన ఆదేశాలను సోమవారం నిలిపివేసింది. 'కోర్టు ఆదేశాలు, కమిటీ సిఫార్సులు నిలిపివేయడం అవసరమని మేం భావిస్తున్నాం. కొత్త కమిటీ ఏర్పాటయ్యేవరకు ఈ స్టే అమల్లో ఉంటుంది' అని ధర్మాసనం పేర్కొంది. కొత్త నిపుణుల బృందాన్ని ఏర్పాటుచేయాలని ఆదేశించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం, సంబంధిత రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జనవరి 21కి వాయిదా వేసింది.దేశంలోనే అతిపురాతన పర్వతశ్రేణి ఆరావళి. ఇక్కడ అక్రమంగా పొందిన అనుమతులతో అడ్డగోలుగా మైనింగ్ జరుగుతోందని ఎప్పటినుంచో ఆందోళన ఉంది. ఇలాంటి సమయంలో 100 మీటర్లు... అంటే 328 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్నవి మాత్రమే పర్వతాలంటూ కేంద్రం కొత్త నిర్వచనం చెప్పింది. 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్‌కు అనుమతించింది. దీనివల్ల హరియాణా, రాజస్థాన్, గుజరాత్, దిల్లీకి ముప్పు తప్పదని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆరావళి పర్వత శ్రేణులు ఉన్న రాష్ట్రాలు కొత్తగా మైనింగ్ లీజులేవీ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిషేధం విధించింది. గుజరాత్ నుంచి జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) వరకూ విస్తరించి ఉన్న ఆరావళి పర్వత శ్రేణుల సమగ్రతను పరిరక్షించేందుకు, గనుల అక్రమ తవ్వకాలను అడ్డుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్న సంగతి తెలిసిందే. విచారణ సందర్భంగా తాత్కాలిక దరఖాస్తుదారుల ప్రవర్తనపై సీజెఐ తీవ్ర అసంతృప్తి చెందారు. ఆరావళి పర్యతాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, పర్యావరణ ముప్పునకు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కమిటీకి సూచించింది. ఈ కేసును జనవరి 21న వివరణాత్మకంగా విచారణ చేపట్టాలని కోర్టు ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.

## శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామికి 108 కళాశాలతో అభిషేకం..

మేడ్చల్ మల్కాజిగిరి,
29 డిసెంబర్ , జనసముద్రం న్యూస్



మల్కాజిగిరి, గౌతమ్ నగర్ లోని శ్రీ ప్రసన్న ఆంజనేయ దేవాలయంలో ధ్వజస్తంభం, కలశాల ప్రతిష్టాపన జరిపి 45 రోజులు పూర్తయిన సందర్భంగా సోమవారం ప్రత్యేకంగా స్వామి వారి దేవాలయంలో మండల పూజా నిర్వహించి, స్వామివారికి 108 కళాశాలతో అభిషేకం జరిపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కానమల్ల నాగరాజు, బాలరాజ్ యాదవ్ దంపతులు, రామచంద్రయ్య , గొల్ల శ్రీను యాదవ్, మల్లయ్య, సనాది నరసింహ, మమత, కరుణ, సుమలత యాదవ్, మమత, తదితరులు పాల్గొన్నారు.

## ఎలమంచిలి వద్ద ప్రమాదంతో పలు రైళ్లు ఆలస్యం..

మొదటి పేజీ తరువాయి

విశాఖ-గుంటూరు (17240) ఎక్స్‌రైళ్లు 3-4 గంటలు ఆలస్యమయ్యాయి. విశాఖకు రావాల్సిన గోదావరి, తిరుపతి-హావ్‌డా కూడా ఆలస్యంగా నడుస్తున్నాయి. ఎలమంచిలిలో ఆగే రైళ్లను అధికారులు విశాఖలో నియంత్రించి పంపుతున్నారు. ఎలమంచిలిలో స్టాప్ లేని వాటిని యథావిధిగా పంపిస్తున్నారు. వందేభారత్, జన్మభూమి సూపర్‌ఫాస్ట్ రైళ్లు విశాఖ నుంచి యథావిధిగా బయల్దేరాయి.

అనకాపల్లిలో టికెట్ కౌంటర్ వద్ద..

పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తుండటంతో అనకాపల్లి రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. సింహాద్రి, జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌ల కోసం పెద్ద ఎత్తున నిరీక్షిస్తున్నారు. ఎలమంచిలిలో జనరల్ టికెట్లను రైల్వే అధికారులు నిలిపివేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ప్రయాణికులకు సూచించారు.

హెల్ప్‌లైన్ ఏర్పాటు

రైలు ప్రమాదం నేపథ్యంలో పలు స్టేషన్లలో హెల్ప్‌లైన్ నంబర్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏర్పాటు చేశారు. రైళ్ల సమాచారానికి సంబంధించిన వివరాలను కాల్ చేసి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

ఎలమంచిలి- 7815909386
అనకాపల్లి- 7569305669
తుని- 7815909479
సామర్లకోట- 7382629990
రాజమహేంద్రవరం- 0883-2420541/43
ఏలూరు- 7569305268
విజయవాడ- 0866-2575167

## ప్రజాభీష్టం మేరకే జిల్లాల్లో మార్పులు..

మొదటి పేజీ తరువాయి

ప్రజల కోరిక మేరకు డివిజన్లు, మండలాలు మార్చామన్నారు. గత ప్రభుత్వం సరిగా ఆలోచించకుండా జిల్లాల విభజన చేసిందని విమర్శించారు. గతంలో పారదర్శకంగా చేసుంటే ఈ సమస్యలు వచ్చేవి కావని మంత్రులు నాదెండ్ల, సత్యకుమార్ వ్యాఖ్యానించారు.

**వారి ఫొటోలు ఉండవు: సత్యప్రసాద్**

"గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలు ఉన్నాయి. గ్రేటర్ సిటీలుగా అభివృద్ధి చేస్తామని సీఎం అన్నారు. రాజముద్రతో 21.8 లక్షల పాస్‌బుక్‌లు పంపిణీ చేస్తున్నాం. జనవరి 9లోగా పాస్‌బుక్‌ల పంపిణీ పూర్తి చేస్తాం. తప్పులు సరిచేశాకే పాస్‌బుక్‌లు ఇవ్వాలని ఆదేశించాం. పాస్‌బుక్‌లపై గత పాలకుల ఫొటోలు తొలగించాం. పోలవరం పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. రాయచోటిని మరింత అభివృద్ధి చేసేందుకు సీఎం హామీ ఇచ్చారు. మంత్రి మండిపల్లిని పిలిచి సీఎం చంద్రబాబు ఓదార్చారు. పరిపాలనా సౌలభ్యం కోసం నిర్ణయాలు తీసుకున్నాం" అని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

**కేంద్రం నుంచి సంపూర్ణ మద్దతు: సత్యకుమార్**

"ఆర్థిక సమస్యలు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం ముందుకెళ్తున్నాం. గతంలో జరిగిన విధ్వంసకర చర్యలను సరి చేస్తున్నాం. మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించే దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టాం. మౌలిక వసతుల కోసం దాదాపు రూ. 3 లక్షల కోట్లను ఖర్చు చేస్తున్నాం. కొప్పర్తి, ఓర్వకల్లుకు పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. మచిలీపట్నం నుంచి హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ వరకు రోడ్డు వెళ్తుంది. కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందుతోంది. గత ప్రభుత్వం మాదిరిగా పథకాలకు తమ పేర్లను కాకుండా.. మహనీయుల పేర్లను పెడుతున్నాం. దీనిపైనా మంత్రివర్గంలో చర్చ జరిగింది" అని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

**రహదారుల కోసం భారీగా నిధులు: నాదెండ్ల మనోహర్**

"ఈ ఏడాదిలో ప్రభుత్వపరంగా చాలా కార్యక్రమాలను అమలు చేశాం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి దిగ్విజయంగా చేసిన పనులు గురించి చర్చించాం. గతంలో ఎన్నడూ లేని విధంగా రూ. 50 వేల కోట్ల వరకూ ఎన్టీఆర్ భరోసా పేరిట పింఛన్లు అందించాం. సచివాలయాల విషయంలోనూ చాలా మార్పులు చేశాం. ఇప్పటి వరకు రూ. 1200 కోట్లు వెచ్చించి రోడ్లను వేశాం. రూ. 2,500 కోట్లు మంజూరు చేసి రోడ్లను మరమ్మతు చేయిస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రతి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం తీసుకొచ్చారు. విశాఖలో పెద్ద ఎత్తున పెట్టుబడులను సీఎం చంద్రబాబు నాయకత్వంలో తీసుకొచ్చాం. ఐటీ సేవలను మరింత విస్తృతం చేసి అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేశాం. పోలీసు శాఖను బలోపేతం చేశాం. గ్రామ, వార్డు సచివాలయాలను స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డుగా మారుస్తున్నాం" అని మనోహర్ తెలిపారు.

**క్యాబినెట్ నిర్ణయాలు ఇవే..**

విశాఖలో ఆసుపత్రి నిర్మాణానికి భూమి కేటాయింపు
పెనుగొండను వాసవీ పెనుగొండగా మార్చేందుకు ఆమోదం
మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం కలిపి జిల్లా
బనగానపల్లె, అడ్డరోడ్డును డివిజన్లగా ఏర్పాటు
చేర్పులు, మార్పులన్నీ జనవరి 1 నుంచి అమల్లోకి
అన్నమయ్య జిల్లా పేరు అలాగే ఉంటుంది.. జిల్లా కేంద్రం మాత్రం మదనపల్లె
అద్దంకి నియోజకవర్గం బాపట్ల జిల్లా నుంచి ప్రకాశం జిల్లాకు మార్పు
ప్రకాశం జిల్లాలో అద్దంకి సబ్‌డివిజన్‌లోనే దర్శి నియోజకవర్గం
రాజంపేటను కడప జిల్లాలో, రైల్వేకోడూరును తిరుపతి జిల్లాలోకి, కడపలోకి సిద్ధవటం, ఒంటిమిట్ట మార్పు
ప్రత్యేక రెవెన్యూ డివిజన్‌గా మడకశిర

## విశాఖ పోర్టు డిప్యూటీ ఛైర్‌పర్సన్‌గా తొలి మహిళా ఐఏఎస్ నియామకం

మొదటి పేజీ తరువాయి

విశాఖ: విశాఖపట్నం పోర్టు అథారిటీ డిప్యూటీ ఛైర్ పర్సన్‌గా మహిళా ఐఏఎస్ అధికారిణి రోష్ని అపరాంజి కోరాటి (ఐఏఎస్) సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖ పోర్టులో ఈ పదవిని చేపట్టిన తొలి మహిళా ఐఏఎస్ అధికారిణి కావడం విశేషం. అస్సాం-మేఘాలయ కేడర్‌కు చెందిన ఆమె తన విద్యాభ్యాసమంతా విశాఖలోనే పూర్తి చేశారు. ఆమె తండ్రి విశాఖపట్నం పోర్టు హై స్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడిగా సేవలందించారు. తండ్రి సేవలు అందించిన సంస్థకు కుమార్తె డిప్యూటీ ఛైర్ పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించడం గమనార్హం.

ఏప్రిల్ 3, 1984లో జన్మించిన రోష్ని.. ఆంధ్రా విశ్వవిద్యాలయం నుంచి జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్స్‌లో మాస్టర్స్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. జిల్లా, రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో ఆమెకు విస్తృత పరిపాలనా అనుభవం ఉంది. అస్సాంలోని జోర్హాట్ జిల్లాకు అదనపు ఉప కమిషనర్‌గా, అదే జిల్లాకు కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌గా సేవలందించారు. విశాఖ పోర్టు అథారిటీకి డిప్యూటీ ఛైర్‌పర్సన్‌గా నియమితులవడానికి ముందు డిప్యుటేషన్‌పై విశాఖ స్పెషల్ ఎకనామిక్ జోన్ (%మాజ్జు%)లో జాయింట్ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా విధులు నిర్వర్తించారు. 2018లో ప్రజా పరిపాలనలో విశిష్ట సేవలకుగాను ప్రధాని అవార్డు సహా అనేక పురస్కారాలు అందుకున్నారు. ప్రవాసుల సమస్యలు వినేందుకు ప్రజాభవన్‌లో ప్రవాసీ ప్రజావాణి కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. గల్ఫ్ వెళ్లే కార్మికుల సమస్యలనూ పరిష్కరిస్తున్నామని చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా గల్ఫ్‌లో ఉన్న తెలంగాణ ప్రజల ఇబ్బందులను పలువురు సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా.. మంత్రి పొన్నం స్పందించారు.

## బోగస్ ఏజెంట్లను నమ్మి మోసపోవద్దు: మంత్రి పొన్నం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ద్వారా విదేశాల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో నైపుణ్యాలను బట్టి ఉపాధి అవకాశాలు వస్తున్నాయన్నారు. టామ్ కామ్ ద్వారా మాత్రమే విదేశాలకు వెళ్లాలని సూచించిన ఆయన.. ఇందులో శిక్షణ తీసుకొని ఇతర దేశాల్లో ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని నిరుద్యోగ యువతకు విజ్ఞప్తి చేశారు. నైపుణ్యం కలిగిన యువతకు గల్ఫ్‌తో పాటు ఇతర దేశాల్లో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం టామ్‌కామ్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

## సీఎం రేవంత్ తిట్లు నాకు దీవెనలు: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని న్యాయస్థానంలో పోరాడుతున్నాం.. వారితో మాకేం సంబంధంవారి విషయంలో సీఎం మాటలు విడ్డూరంగా ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల నాటికి, సర్పంచ్ ఎన్నికల నాటికి పరిస్థితులు చాలా మారాయి. అందుకే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టడం లేదు. ఫైనాన్స్ కమిషన్ నిధుల కోసమే తప్పనిసరి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికలు అంటున్నారు. ప్రజల్లో ప్రభుత్వ పరిస్థితి బాగోలేదు. కడియం నా గురించి ఏం మాట్లాడతారు? వాస్తవాలు దాచలేరు కదా! పోచారం ఈ వయసులో ఏం సాధించారు? గౌరవం నిలబెట్టుకోవాలి కదా" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**కేసీఆర్ పట్ల గౌరవం ఉంటే చాలు..**

మాజీ సీఎం కేసీఆర్‌ను సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో పలకరించడంపై కేటీఆర్ స్పందించారు. "తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కేసీఆర్ పట్ల తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్కరికి గౌరవం ఉంది. ముఖ్యమంత్రి సభలో కేసీఆర్‌ను కలిసేంత సంస్కారం ఉంటే చాలు. ఇదే సంస్కారం బయట మాటల్లో ఉంటే బాగుంటుంది. రాజకీయ ప్రత్యర్థులు ఒకరినొకరు పలకరించుకునేంత సానుకుల వాతావరణం ఉంటే మంచిదే" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## బంగ్లాదేశ్ చొరబాటుదారులు ఎక్కడున్నా పంపించేస్తాం: అమిత్ షా

మొదటి పేజీ తరువాయి

అటువంటి వారిని కాంగ్రెస్ ఓటు బ్యాంకుగా భావిస్తోందన్నారు. ఆ ఓటుబ్యాంకును రక్షించుకునేందుకే ప్రతిపక్ష కూటమి ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(ఎస్‌ఐఆర్)ను వ్యతిరేకిస్తోందని ఆరోపించారు.

అస్సాంలో కాంగ్రెస్ ఎన్నోఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి చేయలేదని అమిత్ షా అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మాత్రం ప్రజల సాంస్కృతిక గుర్తింపును కాపాడటమే కాకుండా రాష్ట్ర సమగ్ర అభివృద్ధిపైనా దృష్టి పెట్టారన్నారు. బంగ్లాదేశ్ చొరబాటుదారులు ఆక్రమించుకున్న లక్షకు పైగా బిఘాల భూమిని ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విడిపించిందని అమిత్ షా అన్నారు. రాష్ట్రంలో పాగా వేసిన చొరబాటుదారులను పూర్తిగా నిర్మూలించడానికి భాజపాకు మరో అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. గత 11 ఏళ్లలో భాజపా ప్రభుత్వం రాష్ట్రంలోని పలు మిలిటెంట్ సంస్థలతో శాంతి ఒప్పందాలు చేసుకుందన్నారు.

## న్యాయమూర్తి అంటూ ఆన్‌లైన్‌లో విచారించి..

మొదటి పేజీ తరువాయి

**ఆమె నుంచి రూ.3.7కోట్లు కాజేశారు. వివరాల్లోకి వెళితే..**

ముంబయి లోని అంధేరీ వెస్ట్ ప్రాంతంలో నివాసముంటున్న 68ఏళ్ల మహిళకు ఈ ఏడాది ఆగస్టులో ఓ ఫోన్ కాల్ వచ్చింది. ఆ తర్వాత నుంచి వరుసగా పోలీసులు, సీబీఐ అధికారులంటూ పలువురు ఆమెకు వాట్సప్, వీడియో కాల్స్ చేశారు. ఆమె ఆధార్‌కార్డును ఉపయోగించి ఓ బ్యాంకు ఖాతా తెరిచినట్లు నిందితులు తెలిపారు. ఆ ఖాతాతో రూ.6కోట్ల మేర అక్రమ లావాదేవీలు జరిపినట్లు చెప్పారు. దీనిపై కేసు నమోదైందంటూ ఓ డిజిటల్ కాపీని పంపించారు. అందులో సీబీఐ లోగో, ఇతరత్రా వివరాలు ఉండటంతో నిజమేనని నమ్మిన బాధితురాలు.. వారు అడిగినట్లుగా తన సొంత బ్యాంకు ఖాతా వివరాలు, ఇతర ఆస్తుల గురించి చెప్పారు.

**దండకారణ్యంలో మావోయిస్టుల దేవుడు.. ఎవరీ 'మిస్టరీ డాక్టర్'?**

ఈ కేసులో డిజిటల్ అరెస్టు చేశామని నమ్మించిన నిందితులు.. ఆన్‌లైన్‌లో విచారణకు హాజరవ్వాలని బెదిరించారు. కొన్ని రోజుల తర్వాత సుప్రీంకోర్టు మాజీ సీజేఐ పేరుతో ఓ వ్యక్తి ఆమెను విచారించి.. ఈ కేసులో బెయిల్ నిరాకరిస్తున్నట్లు చెప్పాడు. అంతేకాదు.. వెరిఫికేషన్ కోసం తన వద్ద ఉన్న డబ్బంతా సీబీఐకి డిపాజిట్ చేయాలని న్యాయమూర్తిగా నటించిన వ్యక్తి ఆదేశించాడు. బాధితురాలు చేసేదేం లేక.. వారు సూచించిన పలు బ్యాంకు ఖాతాలకు డబ్బు ట్రాన్స్‌ఫర్ చేశారు. అలా ఈ ఏడాది అక్టోబరు వరకు పలు దఫాలుగా దాదాపు రూ.3.71కోట్ల వరకు బదిలీ చేశారు. ఆ మొత్తాన్ని వెరిఫై చేసి తిరిగి అప్పగిస్తామని బాధితురాలిని నమ్మించిన కేటుగాళ్లు.. ఆ తర్వాత కాంటాక్ట్ కట్ చేశారు. దీంతో మోసపోయానని గ్రహించిన ఆ మహిళ పోలీసులను ఆశ్రయించారు.

బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. ఆమె బదిలీ చేసిన డబ్బులో అధిక మొత్తం గుజరాత్‌లోని ఓ వ్యక్తి ఖాతాలో జమ అయినట్లు గుర్తించారు. ఆ వ్యక్తిని అరెస్టు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జిల్లాల పునర్విభజనకు కేబినేట్ ఆమోదం

మొదటి పేజీ తరువాయి

మరోవైపు కొత్తగా 5 రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీ క్యాబినెట్ సమావేశంలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి కన్నీటి పర్యంతమయ్యారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటి మార్పుపై ప్రతిపాదనలు ఉన్న నేపథ్యంలో ఆయన కన్నీరు పెట్టుకున్నారు. మంత్రి రాంప్రసాద్‌ను సీఎం చంద్రబాబు ఓదార్చారు. జిల్లా కేంద్రం మార్చుకుంటే తలెత్తే సాంకేతికపరమైన ఇబ్బందులను మంత్రికి ఆయన వివరించారు. రాయచోటి అభివృద్ధి విషయాన్ని తాను చూసుకుంటానని చంద్రబాబు ఇచ్చారు. రాంప్రసాద్‌రెడ్డి ప్రస్తుతం రాయచోటి నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గతంలో సాంకేతిక అంశాలను పక్కన పెట్టి జిల్లాల పునర్విభజనను గత వైసీపీ ప్రభుత్వం చేపట్టడం వల్ల పలు సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిని పరిష్కరించేందుకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి మార్పుపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రంగా రాయచోటినే ఉంచాలంటూ ఆందోళనలు, నిరసనలకు దిగారు. ముఖ్యంగా ఈ అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి మార్పుపై మంత్రి రాం ప్రసాద్ రెడ్డి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. దాంతో ఈ సమావేశంలో కొద్ది సేపు నిశబ్దం ఆవరించింది. జిల్లా కేంద్రం మార్చుకుంటే ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందులను మంత్రి రాం ప్రసాద్‌కు సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు. రాయచోటి అభివృద్ధిని తాను చూసుకుంటానంటూ మంత్రి రాం ప్రసాద్ రెడ్డికి సీఎ చంద్రబాబు హామీ ఇచ్చారు. అనంతరం అన్నమయ్య జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితోపాటు రాం ప్రసాద్ రెడ్డి కేబినెట్ నుంచి బయటకు వచ్చారు. కానీ మీడియా ప్రతినిధులతో మాట్లాడకుండానే రాం ప్రసాద్ రెడ్డి బయటకు వెళ్లిపోయారు.

## తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

మొదటి పేజీ తరువాయి

శ్రీవారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనానికి భారీగా ఏర్పాట్లు చేశారు. డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించనున్న ప్రతిష్టాత్మక వైకుంఠ ద్వార దర్శనాలకు విచ్చేసే భక్తులకు స్వామివారి దర్శనాన్ని దివ్య అనుభూతిగా మార్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి అన్నారు.

ఈసారి వైకుంఠ ద్వార దర్శనాలకు టోకెన్ల కేటాయింపులో విధానాత్మక మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పారు. వైకుంఠ ద్వార దర్శన విధులకు వచ్చిన సిబ్బంది వ్యవస్థను పూర్తిగా అర్థం చేసుకుని సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అధికారులతో అన్నారు. భక్తుల భద్రత, రద్దీ నిర్వహణకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక ఏఐ సాంకేతికత వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఈ సాంకేతికత ద్వార భక్తులు, వాహనాల రద్దీపై ప్రత్యక్ష పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. టీటీడీ, పోలీస్, విజిలెన్స్ విభాగాల నుండి ఐటీ నిపుణులు సమన్వయంతో పని చేస్తూ ఎప్పటికప్పుడు భక్తుల సమాచారాన్ని అప్డేట్ చేస్తూ వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 లోని ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల సెంటర్ లో ప్రదర్శించాలని చెప్పారు. భవిష్యత్తులో తిరుమలకు వచ్చే భక్తుల కోసం సమస్య రహిత వ్యవస్థను నిర్మించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. వైకుంఠ ద్వార దర్శనాలకు విచ్చేసే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. క్యూలైన్లలో ఏర్పాటు చేసిన తాగునీటి కొళాయిలు, అన్న ప్రసాదం పంపిణీ, మరుగుదొడ్ల సౌకర్యాలను పరిశీలించి భక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. వైకుంఠ ద్వార దర్శనాలు పురస్కరించుకుని చాలా వరకు ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశామని చెప్పారు. భక్తుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని క్యూలైన్లలో పలు మార్పులు చేపట్టామని తెలిపారు. క్యూలైన్లలో భక్తులు కూర్చునేవిధంగా ఏర్పాట్లు చేయడంతో పాటు, తాగునీటి సౌకర్యం, క్యూలైన్లకు అనుసంధానంగా అదనపు మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. చలికాలం కావడంతో క్యూలైన్లలోని అన్న ప్రసాదాల పంపిణీ కేంద్రాల్లో అన్న ప్రసాదాలు చల్లబడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకునే ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా భక్తులకు తాగునీరు అందించేందుకు అదనంగా మొబైల్ వాటర్ డ్రమ్స్, మూడు మొబైల్ ఫుడ్ వ్యాన్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

భక్తుల కోసం టీటీడీ అందుబాటులో ఉంచిన సదుపాయాలను వినియోగించు కునేందుకు

# మహబూబాబాద్ జిల్లాలో ప్రభుత్వ పీజీ కళాశాల ఏర్పాటు చేయాలి.

**●టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బాలస్తి రమేష్ పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు.**

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 29

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని టి పి టి ఎఫ్ జిల్లా కార్యాలయంలో పిడిఎస్యు జిల్లా నాలుగవ మహాసభ జిల్లా అధ్యక్షుడు మాదారపు నాగరాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సభకు టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బాలస్తి రమేష్ పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు లు హాజరై మాట్లాడుతూ.. విద్యార్థి ఉద్యమాల దిక్సూచి పిడిఎస్యు విద్యార్థి సంఘం అని కొనియాడారు ప్రగతిశీల భావజాలం వ్యాప్తి జరగాలంటే పిడిఎస్యు లాంటి విప్లవ విద్యార్థి సంఘాలు చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు గత 50 సంవత్సరాలుగా దేశంలోని తాడిత పీడిత ప్రజల విద్యార్థుల భవిష్యత్తు ప్రధాన ధ్యేయంగా వారి అభివృద్ధి కోసం ప్రభుత్వ విద్యాలయాల బలోపేతం కావాలని అలుపెరుగని పోరు నిర్వహించిందని ఈ క్రమంలో పోలీసు నిర్బంధాలను తప్పుడు కేసులను మత ఉన్మాదుల దాడులను ఎదిరించి తెలుగు నేలపై సువర్ణ అక్షరాలతో చరిత్రను సృష్టించిందని




ఆశాభావం వ్యక్తం చేశారు. మహబూబాబాద్ కేంద్రంగా ఈ ప్రాంత విద్యార్థులకు పీజీ కళాశాల ఏర్పాటు చేయాలని ఇక్కడ ఉన్న వనరులను ఈ ప్రాంతానికి దక్కే విధంగా ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని వక్తలు అందరూ ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన ఆదివాసీలు అధికంగా ఉన్న ఈ జిల్లాలో జీవో నెంబర్ మూడు పకడ్బందీగా అమలు చేయాలని అలాగే స్థానికులకు ఉద్యోగ అవకాశాలలో ఆదివాసి గిరిజనులకే అవకాశాలు కల్పించాలని, గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. మహాసభ ప్రారంభానికి ముందు పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు మాదారపు నాగరాజు వికిపిడికిలి జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి బోనగిరి మధు అమరవీరుల సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. మహాసభ మహబూబాబాద్ జిల్లా కేంద్రంగా మెగా మెయింటెనెన్స్ రైల్వే డిపో ఏర్పాటు చేయాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలని, సంక్షేమ హాస్టళ్లకు గురుకులాలకు సొంత భవనాలు నిర్మించి మౌలిక వసతులు మెరుగుపరచాలని, ప్రైవేటు యూనివర్సిటీలను రద్దు చేయాలని, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చి పకడ్బందీగా అమలు చేయాలని, విద్యా రంగంలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని పలు తీర్మానాలను సభ ఆమోదించింది.

ఈ సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య పిడిఎసు జిల్లా కార్యదర్శి బోనగిరి మధు తదితరులు ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మునగాల మహేష్ బోనగిరి మధు, నునావత్ సుష్మంత్, దిలీప్, షేక్ షబ్బీర్, ఇరుగు స్టాలిన్, సంజయ్ బానోతు విష్ణు, యోగేశ్వర్, మరియు జిల్లాలోని వివిధ మండలాల విద్యార్థి ప్రతినిధులు హాజరయ్యారు.

# ఎల్కతుర్తి మండలంలో అభివృద్ధి నిలిచిపోయింది

**మౌలిక వసతుల లేమితో అల్లాడుతున్న గ్రామాలు**

ఎల్కతుర్తి, డిసెంబర్ 29 (జనసముద్రం)

ఎల్కతుర్తి మండలంలోని పలు గ్రామాల్లో మౌలిక వసతుల కొరత గ్రామస్తుల జీవనాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ముఖ్యంగా మురికి కాలువల సమస్య ప్రతి గ్రామంలోనూ తీవ్రమైన స్థాయికి చేరిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువలను శుభ్రం చేయకపోవడం, కొన్ని చోట్ల కాలువలే లేకపోవడంతో మురికి నీరు నేరుగా రోడ్లపైకి చేరి ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది. మండలంలోని అనేక గ్రామాల్లో సీసీ రోడ్లు పూర్తిగా ధ్వంసమై గుంతలమయంగా మారాయి. రోడ్లపై మురికి నీరు నిలిచిపోవడం, ప్రవహించడం వల్ల దుర్గంధం వ్యాపించి పరిసరాలు కాలుష్యంగా మారుతున్నాయి. రోడ్లకు ఇరువైపులా చెత్తాచెదారం పేరుకుపోయి గ్రామాలు అస్తవ్యస్తంగా దర్శనమిస్తున్నాయి. చెత్తకుండీలు నిండిపోవడం, డంపింగ్ యార్డులు నివాస ప్రాంతాలకు అతి సమీపంలో ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు





ఎదుర్కొంటున్నారు.

రోడ్ల పక్కన నియంత్రణ లేకుండా పెరిగిన చెట్లు, నిలిచిపోయిన మురికి నీటి కారణంగా దోమల బెడద అధికమైందని గ్రామస్తులు చెబుతున్నారు. దీని ప్రభావంతో జ్వరాలు, ఇతర అంటువ్యాధులు పెరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిశుభ్రత లోపంతో నిత్యం అష్టకష్టాలు పడుతున్నామని వాపోతున్నారు. అంతేకాక, కొన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య ఇప్పటికీ పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదని పేర్కొంటున్నారు.

గత కొన్ని నెలలుగా గ్రామాల్లో సర్పంచులు లేకపోవడంతో అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చేపట్టాల్సిన అభివృద్ధి పనులు నిలిచిపోవడంతో గ్రామాల పురోగతి అక్కడికక్కడే ఆగిపోయిందని వాపోతున్నారు.సమస్యలు ఉన్నప్పటికీ వాటిపై స్పందించే వ్యవస్థ లేకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.

ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్లో ఉండటంతో నిధుల కొరత ఏర్పడి అనేక పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని సమాచారం. ఇటీవల కొత్త సర్పంచులు బాధ్యతలు చేపట్టడంతో గ్రామ పంచాయతీలు మళ్లీ చురుగ్గా మారతాయనే ఆశ గ్రామస్తుల్లో నెలకొంది.ఇకనైనా గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయా? మురికి కాలువలు, చెత్త సమస్యలు పరిష్కారమవుతాయా? పరిశుభ్రత, మౌలిక వసతులు మెరుగుపడతాయా? అనే ప్రశ్నలు గ్రామ ప్రజలను వెంటాడుతున్నాయి. పాలకులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఎల్కతుర్తి మండలంలోని గ్రామాల దుస్థితిని మార్చాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఈ రోజుల్లో మనిషికి కావాల్సింది ఉచిత విద్య ఉచిత వైద్యం

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 29)

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి

అందులో భాగంగా సర్పంచ్ గారు ఎలక్షన్ ముందు చెప్పినటువంటి హామీల్లో ఇది ఒకటి ఈరోజు మా గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలను గ్రామ సర్పంచ్ మరియు కార్యదర్శి వార్డ్ సభ్యులు వెళ్లి బడి యొక్క పెద్ద సార్ తో బడిలో ఉన్నటువంటి సమస్యలను చర్చించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను



తీర్చుకుంటూ ముఖ్యంగా స్కూల్లో ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య తగ్గుతూ వస్తుంది దీనిని ముఖ్యంగా తీసుకొని తగ్గడానికి గల సమస్యలు సర్పంచ్ గారు పాలకవర్గం తెలుసుకొని సమస్యలను తీర్చి వచ్చే సంవత్సరం స్కూల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని నా యొక్క చిన్న విన్నపం ఇదేవిధంగా ప్రతినెల గ్రామపంచాయతీలో మీ బాడీ మీటింగ్ ఏ విధంగా ఉంటుందో అదే విధంగా మన ప్రభుత్వ పాఠశాలలను వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో సమస్యలను తెలుసుకొని గ్రామపంచాయతీ పాలకవర్గం ఊరు ప్రజలు అందరం కలిసి మన ఊరిలో మన ప్రభుత్వ బడులను కాపాడుకుందాం

# మహా జాతర.శ్రీ కేతేశ్వర కాంకలమ్మ జాతర తేదీని ప్రకటించిన ఆలయ కమిటీ

**●వచ్చే నెల 11వ తారీకు రోజున బ్రహ్మాండంగా జరుపబడును.**

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ డిసెంబర్ 29:

జన్నారం మండలంలో సోమవారం రోజున శ్రీ కేతేశ్వర కంకాలమ్మ మహేంద్రుల ఆరాధ్య దైవంగా కొలవబడే జన్నారం మండలంలోని పోనకల్ పట్టణ కేంద్రంలో వీర్లగుట్టకు స్వయంభుగా వెలసిన శ్రీ కేతేశ్వర స్వామి కంకాలమ్మ మహా జాతర మహోత్సవ తేదీని ఆలయ కమిటీ సభ్యులు వచ్చేనెల 11వ తేదీగా ప్రకటించారు. సోమవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో కమిటీ చైర్మన్ ఎమ్మార్ నర్సింగరావు మాట్లాడుతూ జనవరి 9 ,10, 11 తేదీలలో స్వయంభు శ్రీ కేతేశ్వర కంకాలమ్మ జాతర నిర్వహించబడుతుందని తెలియజేశారు. తేది 09/01/2026 శుక్రవారం రోజున శివలింగ సహిత హరిహర దేవతలకు పంచామృత అభిషేకాలు తీర్థ ప్రసాదం ధ్వజారోహణము నిర్వహించబడును.

తేది10/01/2026 శనివారం రోజున శివలింగ



సహిత హరిహర దేవతలకు పంచామృతా



అభిషేకాలు నిర్వహించబడును.

తేది11/01/2026 ఆదివారం రోజున స్వామివారి 12వ వార్షికోత్సవ జాతర నిర్వహించబడునని కావున భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని అన్నారు.

ఈ కార్యక్రమంలో

ఆలయ కమిటీ సభ్యులు

చిలువేరు నరసయ్య, పర్ల కనకయ్య, పిల్లి మల్లయ్య, కోడి జుట్టు రాజన్న, సంద గోపాల్, పిల్లి అంజయ్య, ఒడిపెల్లి రాములు, ఒడి పెల్లి రాజన్న, పిల్లి రవి, పర్ల శంకర్, శనిగారపు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలను త్వరగా పరిష్కరించాలి ,





**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 29, 2025:

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అర్జీదారాల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం మైలారం గ్రామానికి చెందిన దండ నాయకుల విజయలక్ష్మి తన భర్త చనిపోయారని, మరణ ధ్రువీకరణ పత్రం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం పారుపల్లి గ్రామానికి చెందిన భోగే రాజేశ్వరి తన భర్త మరణించినందున సంబంధిత కుటుంబ సభ్యుల ధృవపత్రాన్ని ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం మురిమడుగు గ్రామానికి చెందిన సంధ్యవేణి నడిపి రాజం తాను కొనుగోలు చేసిన భూమి నిషేధిత జాబితాలో ఉందని, తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల జిల్లాలోని పోచంపాడు గ్రామస్తులు తమ గ్రామ శివారులోని హద్దుల సమస్యలు, విచారణ చేసి పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండల కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన మంద ఇసయ్య తనను, తన భార్యను ఇంటి నుండి వెళ్లగొట్టిన తన చిన్న కొడుకు, కోడలు వేధింపుల నుండి కాపాడి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని దొరగారిపల్లె ప్రాంతానికి చెందిన కొడిపె పోశవ్వ తనకు ఒంటరి మహిళ పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండల కేంద్రానికి చెందిన ఆడెపు రాయమల్లు తన స్వార్జిత ఆస్తిని తన కుమారులకు పంచి ఇచ్చానని, ప్రస్తుతం తన పోషణ పట్టించుకోవడం లేదని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎండి అల్లిలుద్దీన్ ను అభినందించిన మాజీ ఎమ్మెల్యే

వెల్దండ,డిసెంబర్,30 (జనసముద్రం న్యూస్)

చేర్యూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా ఇటీవల ఎన్నికైన ఎండి అలీలుద్దీన్ ఆదివారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి,అభినందించారు కల్వకుర్తి లోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో ఎండి అలీలుద్దీన్ మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,గోలి శ్రీనివాసరెడ్డి, అలీలుద్దీన్ కు శాలువా కప్పి అభినందించారు పార్టీ అభివృద్ధికి, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలని అన్నారు అలాగే జడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికల కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు ఈ



కార్యక్రమంలో చేర్యూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాసు, మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మైసయ్య,ఉప సర్పంచ్ కొండల్,మాజీ ఉపసర్పంచ్ నరసింహ,వార్డ్ మెంబర్ లాలయ్య, రమేష్,కుమార స్వామి,బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బాబా తదితరులు పాల్గొన్నారు

# బోర్లు మోటార్లను ప్రారంభించిన మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 29)

ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో సోమవారం బోర్లు మోటార్లను మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేర బేగం ప్రారంభించారు. 9వ వార్డు ఉప్పర కాలనీలో బోరు మోటారు. 8వ వార్డు ఎస్సీ కాలనీలో మోటార్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో నీటికి ఇబ్బంది లేకుండా చూడవలసిన బాధ్యతను మా పాలకవర్గం తీసుకుంటుందన్నారు ఆరు నెలల వ్యవధిలో ఏ వార్డులో కూడా నీటికి ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు మంచినీటి వసతి తో పాటు పాఠశాలల అభివృద్ధి మురుగు కాలువల నిర్మాణం త్వరలోనే చేపట్టుతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోతే మధుసూదన్



రెడ్డి వార్డు సభ్యులు సిరిపురం ప్రమీల దొమ్మాటి వెంకటలక్ష్మి అంబటి పద్మ. మోస్కంటి సాయి కృష్ణ. జెల్ల రవి. జెల్ల రజిత. ఆకారం బాల మల్లు. అనరాసి నరసింహులు ఎస్.కె సమద్. బత్తుల నవీన్. నాయకులు ఎస్కే గౌస్ లక్ష్మయ్య నర్సయ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# నాడు మొక్కలు - నేడు వృక్షాలు....

**హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు. ధైద వెంకన్న.....**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 29

మహబూబాబాద్ జిల్లా

2019 లో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పత్తిపాక రోడ్ లో ఉన్న గోశాలలో గర్రిపెల్లి వెంకటేశ్వర్ల దంపతుల 27వ పెళ్లి రోజు సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి ఒక్కొక్కరికి 27 మొక్కలు చొప్పున 54 మొక్కలు ఇచ్చి వారితో మొక్కలు నాటించాను. ఈ రోజు అవ్వి నేడు వృక్షాలుగా అయినాయి......



ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ......రాబోయే భావితరాల కోసం నేను నా వంతుగా 17 సంవత్సరాల నుంచి.ఇప్పటి వరకు 17 లక్షలకు పైగా మొక్కలు నాటుకుంటూ వాటికీ నీరు పోస్తు వాటిని సంరక్షిస్తున్నాను ఈ రోజు అవ్వు కొన్ని లక్షల వృక్షాలుగా పెరిగాయి. నేను నాటిన మొక్కలు నేడు వృక్షాలుగా చూడడంతో ఉప్పొంగిన ఆనందంలో కంటి నుంచి కన్నీళ్లు వచ్చాయని తెలిపారు.

అమ్మ పేరుతో.పుట్టినరోజు.పెళ్లి రోజు.గృహ ప్రవేశం.పదవి విరమణ రోజు. చనిపోయిన రోజు. పెద్దకర్మ రోజు.సంవత్సరానికి.ఇలా ప్రతి సందర్భంలో నిరంతరం పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు ఇస్తున్నాను.

# సామాజిక సేవకులు కవి రచయిత పసుల రవికుమార్ కు అభినందనల వెల్లువ

**●వేములవాడ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ పసుల రవికుమార్ కు అవార్డులు అందజేత**

కరీంనగర్(జనసముద్రం న్యూస్): ఆదివారం రోజున హైదరాబాద్ హిమాయత్ నగర్ సరిగమ మ్యూజిక్ స్టూడియో ఆడిటోరియంలో.. ఓరుగల్లు స్వరాల జల్లు అధ్యక్షురాలు నీరజ నీరజ ఓరుగల్లు స్వర జల్లు కార్యక్రమం నిర్వహించి ఇట్టి కార్యక్రమంలో కరీంనగర్ పట్టణంకు చెందిన పసుల రవికుమార్ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ సామాజిక సేవకులు కవి రచయిత లఘు చిత్రాల కథ రచయిత దర్శకుడు నిర్మాత నటుడు పసుల



క్రియేషన్ యూట్యూబ్ ఛానల్ అధినేత పసుల రవికుమార్ ను సినిమా నటుడు కమెడియన్ పృథ్వీరాజ్ అభినందించారు. సినిమా పాటల గేయ రచయితలు గాయకులు ప్రణయ్ కుమార్ కొంచెం కూర ఉంటే, చైతన్య అర్జున్, మూడు రంగుల జెండా, దేవుడు వరమందిస్తే మ్యూజిక్ డైరెక్టర్ గంటాడి కృష్ణ ప్రముఖులు.. పసుల రవి కుమార్ ను అభినందిస్తూ కవి రచయిత అవార్డును ప్రముఖుల చేతుల మీదుగా రవికుమార్ కు బహుకరించారు. ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక సేవలు చేస్తూ పసుల క్రియేషన్ యూట్యూబ్ ఛానల్ ద్వారా రవికుమార్ ప్రతి ఒక్క లఘు చిత్రాలలో అందరికీ ఉపయోగపడే ఇతివృత్తంలాగే ఉంటుంది అని అన్నారు ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ యూట్యూబ్ అంటే వినోదం అందిస్తుంది సామాజిక చైతన్యాన్ని కలిగిస్తుంది అలాంటి సందేశాత్మకమైన లఘు చిత్రాలు తీయడంలో నాకు తృప్తి ఉంటుంది అన్నారు. నా లఘు చిత్రాల ద్వారా అందరూ మంచిని నేర్చుకోవాలని కోరారు.

# ధర్మన్న పోరు బాటలో పయనిద్దాం

**●ధర్మన్న 25వ వర్ధంతి సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి పిలుపు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 29

మహబూబాబాద్ పట్టణ పరిధిలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఈ ప్రాంత ఉద్యమ నేత, మాజీ సర్పంచ్ ఉద్యమ నేత అమరజీవి బి ధర్మన్న 25వ వర్ధంతి సభ స్థానిక కొండపల్లి గోపాల్ రావు నగర్ కాలనీ ధర్మన్న స్తూపం వద్ద నేడు ఘనంగా నిర్వహించడం జరిగింది ధర్మస్థూపానికి ముందుగా నేతలు శ్రేణులు అందరూ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన 25వ వర్ధంతి సభకు చింతకుంట్ల వెంకన్న అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ ధర్మన్న సేవలు మరువలేనివి అన్నారు ధర్మన్న చేసిన ఉద్యమాలు అమోఘం అన్నారు ఈ ప్రాంతంలో భూ పోరాటాలు అనేక ఉద్యమాలు దొర పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి ఈ ప్రాంతంలో ప్రజల పక్షాన నిలబడ్డ గొప్ప వ్యక్తి ధర్మన్న అన్నారు ఆయన బాటలో అందరం పయనిద్దామని తెలిపారు 1994లో ఎమ్మెల్యే సీపీఐ గెలవడంలో ధర్మన్న కీలక పాత్ర పోషించి గెలిపించారన్నారు 1995లో మేజర్



గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిపించడంలో ధర్మాన్నది కీలకపాత్ర అన్నారు ఈ ప్రాంతంలో ఎన్ని కేసులు పెట్టిన భయభ్రాంతులకు గురిచేసిన ప్రజలకు అండగా నిలబడ్డ ఏకైక గొప్ప వ్యక్తి ధర్మన్న అన్నారు హాకీ క్రీడాకారుడిగా ఈ ప్రాంతంలో క్రీడలు రావడంలో తన వంతు పాత్ర పోషించాడని తెలిపారు ఆ రోజుల్లో పోలీసులు ప్రభుత్వాలు ఎంత నిర్బంధం పెట్టిన వెరవకుండా ప్రజల కోసమే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయుడు అమరజీవి ధర్మన్న అన్నారు ధర్మన్న జీవితం స్ఫూర్తిదాయకమని ఆయన స్ఫూర్తి 25 ఏళ్లుగా ప్రజల మధ్యలో ఉన్నదని అన్నారు ఆయన చేసిన పోరాట మార్గంలో ఈ ప్రాంత కమ్యూనిస్టులంతా పయనం ఇస్తామని ప్రతిజ్ఞ బోనాలు ముఖ్యంగా భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవ జనవరి 18న ఖమ్మం జిల్లా కేంద్రంలో ఐదు లక్షల పార్టీ శ్రేణులతో జరుగుతుందని దీనిని ఈ ప్రాంతం



నుంచి వేలాదిగా కదిలి వచ్చి జయప్రదం చేయాలని రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో అధిక సీట్లు గెలుచుకొని ఎక్కువమంది ప్రజలకు అండగా సిపిఐ పనిచేస్తుందని బి విజయ సారథి తెలిపారు

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బి అజయ్ సారథి రెడ్డి ధర్మన్న సతీమణి బి నీరజారెడ్డి ధర్మన్న ధర్మన్న కుమారుడు ఎన్నారై బి రంజిత్ రెడ్డి పెరుగు కుమార్ దేశపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న కట్లోజు పాండురంగా చారి వరిపల్లి వెంకన్న తండ సందీప్ వీరవెల్లి రవి వెలుగు శ్రావణ్ ఎండి ఫాతిమా బానోత్ లింగ్య నాయక్ కేదాసు రమేష్ అజ్మీర వేణు ఎండి మహమూద్ జలగం ప్రవీణ్ ఆబోతు అశోక్ వంకాయలపాటి చిరంజీవి కొమ్ము నారాయణ కూరాకుల పాల్ మంద శంకర్ తండ శ్రీనాథ్ ఎండి రఫీ చీది రాల జ్ఞానేశ్వర్ చరిత్ రెడ్డి ధర్మచరణ్ రెడ్డి పాల్గొన్నారు

# ఆలేరు ప్రభుత్వ విప్ అసెంబ్లీలో పలు ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రికి విజ్ఞప్తి ..

**●ఆలేరు ప్రజల చిరకాల కోరిక అ**
**●రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అది ప్రజల అభివృద్ధి ప్రయాణానికి పెద్ద మైలురాయిగా నిలుస్తుంది....**
**●ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లప్పుడూ ప్రజలతోనే ఉంటానని,...**
**●దూర ప్రాంతాల్లో ఉన్న కొన్ని గ్రామాలకు రేషన్ సౌకర్యం...**
**●కొత్త రేషన్ కార్డు ఏర్పాటు చేయాలి...**

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

తెలంగాణ రాష్ట్ర లెజిస్లేటివ్ అసెంబ్లీలో ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల అయిలయ్య ఆలేరు ప్రజల అభివృద్ధి, పరిపాలనా సౌలభ్యం మరియు సామాజిక సంక్షేమానికి సంబంధించిన కీలక అంశాలను ప్రస్తావిస్తూ



ఘనంగా మాట్లాడారు.శ్రీ అయిలయ్య పేర్కొంటూఆలేరు నియోజకవర్గం విస్తీర్ణం పరంగా విశాలంగా ఉండడంతో పాటు, జనాభా పరంగా కూడా రాష్ట్రంలో పెద్ద నియోజకవర్గాల్లో ఒకటిగా ఉందన్నారు.గత 20 సంవత్సరాలుగా ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌పై ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సంఘాలు పునఃపునః పోరాటాలు నిర్వహించారని గుర్తుచేశారు.ప్రజల భావోద్వేగం, పరిపాలనా అవసరం దృష్ట్యా ఆలేరు నియోజకవర్గాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాల్సిన సమయం ఆసన్నమైందని స్పీకర్ గారి దృష్టికి తీసుకువచ్చారు.అలాగే ఆయన మరింతగా సూచిస్తూవిస్తారమైన గ్రామాల పరిధి కలిగి, జనాభా అధికంగా ఉన్న రఘునాథపురం ప్రాంతాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.దూర ప్రాంతాల్లో ఉన్న కొన్ని గ్రామాలకు రేషన్ సౌకర్యం అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున, ఆ గ్రామాల్లో కొత్త రేషన్ షాపులు ఏర్పాటు చేయడంలేక డీలర్ ఆధ్వర్యంలో పంపిణీ కేంద్రాలు ప్రారంభించడంవంటి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా శ్రీ బీర్ల అయిలయ్య పేర్కొంటూ"ఆలేరు ప్రజల చిరకాల కోరిక అయిన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు జరిగితే, అది ప్రజల అభివృద్ధి ప్రయాణానికి పెద్ద మైలురాయిగా నిలుస్తుంది.మా ఆలేరు వెనుకబడిన ప్రాంతాలను ముందుకు తీసుకువచ్చే బాధ్యతాయుత నిర్ణయంగా ఇది నిలుస్తుంది.ముఖ్యమంత్రివర్యులు ఈ అభ్యర్థనను సానుకూలంగా పరిగణించి తక్షణ నిర్ణయం తీసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను" అని అన్నారు.అంతేకాకుప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లప్పుడూ ప్రజలతోనే ఉంటానని,ఆలేరు అభివృద్ధి కోసం అసెంబ్లీ, ప్రభుత్వం, అధికారులతో నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# జిల్లా స్థాయి గణిత ప్రతిభా పరీక్షకు ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ బూసా విశాల్

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్...

తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా స్థాయిలో ఖమ్మంలో జరగనున్న మాథ్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపిక కానున్న విద్యార్థులకు ఆర్థిక చేయూతగా మధిర పట్టణనివాసి పీఎం శ్రీ లిమదుపల్లి ఉన్నత పాఠశాల సీనియర్ గణిత ఉపాధ్యాయులు బూసా కోటేశ్వరరావు కుమారుడు బూసా విశాల్ పదివేల రూపాయలను టిఎంఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ కు అందించడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలలోని



విద్యార్థులలో టాలెంట్ టెస్ట్ ద్వారా చక్కని ప్రతిభ చూపే నిరుపేద ప్రతిభా విద్యార్థులకు ప్రోత్సాహకంగా ఆర్థిక చేయూతనందించిన లిడాక్టర్ బూసా విశాల్ కు, మండల సీనియర్ గణిత ఉపాధ్యాయులు బూసా కోటేశ్వరరావులివారి కుటుంబ సభ్యులకు మధిర మండల టీఎంఎఫ్ లిఅధ్యక్షులు షేక్ చాంద్ పాషా, టీఎంఎఫ్ టాలెంట్ టెస్ట్ కన్వీనర్ అహ్మద్ ఖాన్‌లిలు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మధిర మండలం నుంచి జిల్లా స్థాయిలో హాజరు కానున్న చిన్నారులు చక్కని ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

# తెలంగాణలోఈ సారి వేల సంఖ్యలో సర్పంచులు గా గెలిచినటు వంటి యువకులు యువతులు

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 29 )

రాజన్న సిరిసిల్ల జిల్లా ఏపార్టీ కి బండెడ్ కాకుండా అన్ని పార్టీలను పాలకులను గౌరవిస్తూ పెద్దలను పేదలను, చిన్నవారిని. కుల మత బేధం లేకుండా మంచి ప్రవర్తనతో సంబంధాలు కొనసాగిస్తూ పంచాయితీ రావాల్సిన పండ్స్ తో అభివృద్ధి చేస్తూ. ప్రభుత్వ పాలకులను ప్రతిపక్షాన్ని కూడా నీలాదిస్తూ ప్రశ్నించడం నిరసించడం. అలవాటు గా మార్చుకొని అభివృద్ధి లో ముందుకు సాగాలని వారిని కోరుతూ.ఆలాగే పాలకులు. ప్రతి పక్షాలు మానవతా దృకుపాతం తో వ్యవహారిస్తూ భూమి లేని పేదలకు వెంటనే భూములు పంచాలని. అలాగె బడ్జెట్ వాటాలు సక్రమంగా అమలు జరుగేలా చేయాలనీ. ఉద్యోగాలు భర్తీ చేయాలనీ. పాలక ప్రతి పక్షలను. ఆలాగే కేంద ప్రభుత్వ%శీ% కూడా అడివి భూమి ఆదివాసీ గిరిజనులకే పంపిణి చేయాలనీ మరియు బీసీ లకు రావసిన అన్ని వాటాలు సక్రమంగా



అమలు జరుగేలా చూడాలని డిమాండు చేయడం జరిగింది డాక్టర్. రెడ్డి మల్ల శ్రీనివాస్. రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా ఆర్ పి ఐ పార్టీ సీనియర్ నేత %డ% తెలంగాణ రాష్ట్ర జెనరల్ సెక్రటరీ,

# నూతనలిసంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి .

**న్యూ ఇయర్‌లివేడుకల వేళ.. హద్దులు దాటితే కఠిన చర్యలు తప్పవు**

**మధిర ,రూరల్,ఎస్సై లక్ష్మీ భార్గవి**

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్....

న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి మధిర రూరల్ ప్రజలకు సూచించారు. న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి




చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దన్నారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో శుభాకాంక్షలు తెలుపుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికలు రూపొందించుకోవాలని విద్యార్థులకు, యువతకు వారు సూచించారు.

# చైనా మాంజా విక్రయించినా వినియోగించినా జైలు శిక్ష తప్పనిసరి

**మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్**

మహబూబాబాద్, ప్రతినిధి జనసముద్రం న్యూస్ (డిసెంబర్ 29)

మహబూబాబాద్ జిల్లా పరిధిలో నిషేధిత చైనా మాంజా విక్రయం, వినియోగం పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా. శబరీష్ స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో గాలిపటాల ఎగరవేతకు యువత సిద్ధమవుతున్న తరుణంలో, ప్రమాదకరమైన చైనా మాంజా వినియోగం పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. చైనా మాంజా (సింథటిక్ దారం, గాజు పొడి కలిపిన దారం) వినియోగం వల్ల పక్షుల మెడలు, రెక్కలు కోసుకుపోవడం, ద్విచక్ర వాహనదారులు తీవ్రంగా గాయపడటం, ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని ఎస్పీ తెలిపారు. ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పుగా మారిన ఈ మాంజాను ఎవరైనా విక్రయించినా లేదా వినియోగించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చైనా మాంజా విక్రయం లేదా వినియోగంలో పాల్గొన్నవారికి ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని, ఇది చట్టవిరుద్ధమని



స్పష్టం చేశారు. నిషేధిత మాంజా నిల్వలు, విక్రయాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రజలు చైనా మాంజాను పూర్తిగా నివారించి, ప్రభుత్వ అనుమతితో ఉన్న కాటన్ దారాలతో మాత్రమే గాలిపటాలు ఎగరవేయాలని సూచించారు. ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్నట్లు లేదా వినియోగిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.

# మున్సిపల్ కమిషనర్ కు విన్నపం...

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్....

మధిర మున్సిపల్ కమిషనర్ గారికి మనవి ఆత్కూరు, ముస్లిం కాలనీ, హనుమాన్ కాలనీ నుంచి ఠాగూర్ స్కూల్, మధిర బస్టాండ్ , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయం మీదుగా పోయే ఈ బైపాస్ రోడ్డు క గత కొంతకాలం నుండి పెద్ద పెద్ద గుంటలతో అనేక ఇబ్బందులు పడుతున్నాము. మధిర మెయిన్ రోడ్డు ప్యాచ్ వర్క్ కోసం మెయిన్ రోడ్డు పగలగొట్టి నా వేస్ట్ తారును మట్టిని ఈ రోడ్డుమీద వేసి గుంటలు పూడ్చగలరని కోరుతున్నాం.



# ధీరావత్ రాగ్య నాయక్ 24 వర్ధంతి

**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 30 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ రిపోర్టర్ అలవాల రవికుమార్**



ఈరోజు హుజూర్నగర్ పట్టణంలో టౌన్ హాల్ యందు నియోజకవర్గ వ్యాప్తంగా స్వర్గీయ లిధీరావత్ రాగ్య నాయక్ గారి 24వ వర్ధంతి సందర్భంగా దివ్య శృతిని స్మరించుకుంటూ హుజూర్నగర్ నియోజకవర్గ సేవాలాల్ అధ్యక్షులు లిబానోతు తులసి రామ్ నాయక్ గారి అధ్యక్షతన ఘన నివాళులు అర్పించడం జరిగింది . గిరిజన జాతి కోసం అహర్నిశలు పాటుపడి సేవా మార్గాన్ని ఎంచుకొని గిరిజన జాతి ఖ్యాతిని ఉనికిని చాటి జనహృదయ విజేతగా నిలిచారు వారికి ఘన నివాళి అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తేజావత్ రవి నాయక్ గారు మాజీ సర్పంచ్ బానోతుVT నాయక్ తేజావత్ సైదులు నాయక్ జామ్లా తండ గ్రామ సర్పంచు బానోతు భాస్కర్ నాయక్ కింది తండా సర్పంచ్ మాలోతు జ్యోతి శ్రీను నాయక్ చెన్నై పాలెం సర్పంచ్ భూక్య రవీందర్ నాయక్ మంచా తండా సర్పంచ్ మాలోతు బాబు నాయక్ తుమ్మల తండా సర్పంచ్ సొదాసు శీను నాయక్ గుర్రంపోడు తండా సర్పంచ్ మూడవత్ యాంకు నాయక్ భీమ్లా తండా సర్పంచ్ నాగు నాయక్ కామాచికుంట తండా సర్పంచ్ ధరావత్ గోవిందు నాయక్ బిలియా నాయక్ తండ సర్పంచ్ బానోతు రాముడు నాయక్ లచ్చా తండా సర్పంచ్ వాగుడోత్ రవి నాయక్ సిరి హాస్పిటల్ ఎండి నాగు నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు సైదా నాయక్ మాజీ ఎంపీటీసీ రాములు నాయక్ బంగియ నాయక్ NGO ప్రెసిడెంట్ వాంకుడోత్ గోవిందు నాయక్ మాజీ సర్పంచ్ భూక్య నాగు నాయక్ ఉపసర్పంచ్ మూడు నాగేశ్వరరావు వడిత్య వస్త్ర నాయక్ శంకర్ నాయక్ యువ నాయకులు బిక్షం నాయక్ మగతా నాయక్ గుర్రంపోడు లిఫ్ట్ చైర్మన్ నాగు నాయక్ మోహన్ నాయక్ భూక్య కొండ నాయక్ చెన్నై పాలెం యువ నాయకులు బజ్జు నాయక్ అడ్వకేట్ వెంకటేష్ నాయక్ మొదలైన వారు పాల్గొని గిరిజన జాతి ముద్దుబిడ్డ ఆయన భాగ్య నాయక్ గారికి ఘన నివాళులర్పించడం జరిగింది

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి ::

**●అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 29**





మహబూబాబాద్ జిల్లా లో ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు,సోమవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, అన్ని విభాగాల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల కు పంపి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సోమవారం వివిధ విభాగాలకు చెందిన మొత్తం (86) ప్రజావాణి దరఖాస్తులు వచ్చాయన్నారు. డోర్నకల్ మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన తోట బిందు తనకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని ఇందిరమ్మ ఇల్లు ఇప్పంచాలని కోరారు.మహబూబాబాద్ కు చెందిన ఏం. రాజేష్, జిల్లాలో ఎస్సారెస్పీ కెనాల్, కాలువల ప్రక్కన ప్రభుత్వ భూములు కబ్జా గురి అవుతున్నాయని అట్టి భూములను సంరక్షించాలని దరఖాస్తు చేశారు,నెల్లికుదురు మండలం రాజులకొత్తపల్లి గ్రామానికి చెందిన తూళ్ళ సురేష్ తన తండ్రి పేరు మీద గల ఒక ఎకరం భూమిని అక్రమంగా టి.రవి కుమార్ అను వ్యక్తి రిజిస్ట్రేషన్ చేసుకొని వారి తండ్రి పేరు మీద వచ్చిన ఇందిరమ్మ ఇల్లుని అట్టి స్థలంలో అక్రమంగా నిర్మించుకున్నందున అట్టి నిర్మాణాన్ని నిలుపాలని కోరారు. కేసముద్రం మండలం రంగాపురం గ్రామపంచాయతీ సింగిలాల్ తండాకు చెందిన దారావత్ బాల్ సింగ్ తనకున్న 9 ఎకరాలలో మొక్క జొన్న పంట వేసియున్నానని అందుకు సరిపడా యూరియా ఇప్పించాలని కోరారు. మహబూబాబాద్ పట్టణానికి చెందిన పోతుగంటి వెంకటేశ్వర్లు గుండ్రాతి మడుగు గ్రామ రెవెన్యు పరిధిలోని సర్వే నెంబర్లలో తనకున్న ఎకరం 25 గుంటలకు సర్వే కోసం రెవెన్యు అధికారికి పలు పర్యాయాలు దరఖాస్తు పెట్టుకున్న పట్టిచ్చుకోవట్లేదని అట్టి భూమిని సర్వే చేపించి ఇవ్వగలరని కోరారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జి.మరియన్న,ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, దేశి రామ్ నాయక్, శ్రీనివాసరావు, శ్రీనివాస్, డిపిఓ హరిప్రసాద్, ఎల్డిఎం యాదగిరి, వెల్ఫేర్ అధికారిని సబిత, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, మెప్మా ప్రాజెక్ట్ అధికారిని విజయ, పరిశ్రమల శాఖ అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, సివిల్ సప్లై కృష్ణవేణి, డీఎస్ఓ రమేష్, అన్ని విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కబడ్డీ పోటీలపై జిల్లా విద్యాశాఖ అధికారి సమీక్ష.

**పినపాక,డిసెంబర్ 29, జన సముద్రం న్యూస్.**



పినపాక మండలంలోని ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవరి 7వ తేది నుండి 11వ తేది వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే 69వ అండర్ 17 బాలుర జాతీయ కబడ్డీ పోటీలు విజయవంతం చేయడం కోసం అందరూ సమిష్టి గా కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి కోరారు. సోమవారం ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల అధికారులు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాలల యజమానులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ఏడుళ్ల బయ్యారం గ్రామంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం మనందరికీ గర్వకారణం అని, ఈ పోటీలను విజయవంతం చేయడం కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అదే విధంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు కూడా ఈ టోర్నమెంటు విజయవంతం చేయడం కోసం సహకరించాలని కోరారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే క్రీడాకారుల కోసం వసతి ఏర్పాట్లు, రవాణా ఏర్పాట్లకు ప్రైవేటు పాఠశాలల యజమానులు సహకరించాలని కోరారు. పోటీల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు, క్రీడా మైదాన సన్నద్ధత, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, వసతి, భోజన ఏర్పాట్లపై మండల అధికారులతో విస్తృతంగా చర్చించారు. క్రీడాకారుల భద్రత, వైద్య సదుపాయాలు, అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. జాతీయ స్థాయి పోటీలు కావడంతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే క్రీడాకారులు, కోచ్‌లు, అధికారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి స్పష్టం చేశారు. స్వచ్ఛంద సంస్థలు, క్రీడా సంఘాలు, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేసి ఈ పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సంకీర్త్, మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య కార్యనిర్వహక కార్యదర్శి వాసిరెడ్డి నరేష్ కుమార్, పిడి వీరన్న, సీనియార్ పిడి ప్రేమ్ కుమార్, గ్రామ పెద్దలు కంది సుబ్బారెడ్డి, ప్రైవేటు పాఠశాలల యజమానులు గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, యూసఫ్, బండారు నరేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, క్రీడా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్

**మేడ్చల్ మల్కాజిగిరి: 29 డిసెంబర్ , జనసముద్రం న్యూస్.**



మల్కాజిగిరి నియోజకవర్గం, మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని విష్ణుపూరి ఎక్సటెన్షన్‌లో సుమారు రూ.12 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ సోమవారం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ, డివిజన్ అభివృద్ధిలో భాగంగా ఇదే పనుల కింద మరో రూ.18 లక్షల వ్యయంతో సీసీ ప్యాచ్ పనులను కూడా చేపడుతున్నట్లు తెలిపారు. భూగర్భ డ్రైనేజీ పనుల కారణంగా కొన్ని రోడ్ల పనులు తాత్కాలికంగా నిలిచిపోయాయని, మిగిలిన ప్రాంతాల్లో రోడ్డు అభివృద్ధి పనులు దాదాపు పూర్తయ్యాయని పేర్కొన్నారు.

కాలనీ వాసులు మాట్లాడుతూ, గతంలో మంజూరైన బాక్స్ డ్రైన్ పనులు కాలనీ అంతర్గత వివాదాల కారణంగా ఆలస్యం కావడంతో శాంక్షన్ గడువు ముగిసిందని తెలిపారు. వాటిని మళ్లీ మంజూరు చేయాలని కోరుతూ కార్పొరేటర్ శ్రవణ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏ.ఈ. నవీన్, రమేష్, అర్చన, లక్ష్మి, చారీ, సచిన్, సందీప్, రాంచేందర్, వసంత, రవీందర్, నందు యాదవ్, నాగరాజ్, శ్రీనివాస్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ఎన్నికల విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు మంజూరు చేయాలి.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 29**



మహబూబాబాద్ జిల్లా లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మానుకోట జిల్లా శాఖ ఆధ్వర్యంలో వేసవిలో ఎన్నికల విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు మంజూరు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి వి.రాజేశ్వరరావు కి వినతి పత్రం అందజేయడం జరిగింది. అదేవిధంగా కులగ గణన విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ ఇవ్వాలని, పంచాయతీ ఎన్నికల్లో రెండో విడతలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెండు సీసీల్స్ మంజూరు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంజి రాల నాగరాజు, గుడిబోయిన గోపికృష్ణ, కురవి మండల అధ్యక్షులు కందగట్ల వెంకటేశ్వర్లు మొదలగువారు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో సన్మానించబడ్డ పెన్షనర్లు

**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 30 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవికుమార్**



తెలంగాణ రాష్ట్రంలో హెల్త్ కార్డులు చెల్లుబాటు కాకపోవడానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని సూర్యాపేట జిల్లా ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బొల్లు రాంబాబు, దండ శ్యాంసుందర్ రెడ్డిలు తీవ్రంగా ధ్వజమెత్తారు. సోమవారం హుజూర్నగర్ పెన్షనర్ల కార్యాలయంలో జన్మదిన వేడుకలు, పెన్షనర్స్ డే సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి సంఘం అసోసియేట్ అధ్యక్షులు ఎం ఎస్ ఎన్ రాజు అధ్యక్షత వహించారు. హెల్త్ కార్డులు చెల్లకపోవటం వల్ల అనేకమంది ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ప్రాణాలు పోతున్నాయని రాంబాబు, శ్యాంసుందర్ రెడ్డిలు ఆందోళన వ్యక్తం చేశారు. డిసెంబర్ నెలలో హెల్త్ కార్డులు చెల్లుబాటు అయ్యేందుకు విధివిధానాలు రూపొందిస్తామని ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ హామీ ఇచ్చి కూడా నిలబెట్టుకోలేకపోయారని ఆరోపించారు. ఈ విషయంలో సీఎస్ హామీ మేరకు రాష్ట్రస్థాయిలో చేపట్టిన ధర్నా విరమించుకొని పెన్షనర్ల ముందు సంఘాలు తలెత్తుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. హెల్త్ కార్డుల కోసం రాష్ట్ర పెన్షనర్ల సంఘం నిర్మాణాత్మక పోరాటం చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తుందని తెలిపారు. అలాగే రిటైర్ అయిన ఉద్యోగుల బకాయిలు ఏండ్లు గడుస్తున్న రాకపోవటంతో తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. 5 డి ఏ లు పెండింగ్లో ఉంచటం, పిఆర్సి అమలు చేయకపోవడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనంగా పేర్కొన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో 102 సంఘాలు హెల్త్ కార్డుల చెల్లుబాటు కోసం ఐక్య ఉద్యమాలు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా సుమారు పదిమందిని శాలువలు, మెమెంటోళ్ళతో సత్కరించారు. సమావేశంలో పెన్షనర్ల సంఘం నాయకులు కొప్పుల వీరారెడ్డి, ధర్మోరి వెంకటేశ్వర్లు, పారుపల్లి చంద్రశేఖర్, కలిమెల లక్ష్మయ్య, చెన్న సైదులు, కెవిఎన్ మూర్తి, దేవన్న, కోటయ్య, ఎల్ సత్యనారాయణ, జక్కుల వెంకటేశ్వర్లు, పురుషోత్తం, విద్యాసాగర్, రామలక్ష్మి, ఇందిరాల వెంకటేశ్వర్లు, ఎల్ సత్యనారాయణ, ఎల్ వెంకటేశ్వర్లు, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన గోవిందుడి భజన

**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 30 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవికుమార్**



మండల కేంద్రంలోని లింగగిరి గ్రామంలో ఉన్న రామాలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా భజన కార్యక్రమం వైభవంగా జరిగింది. మొదట దేవాలయంలో అర్చకులు పూజలు చేశారు. తిరుపావై సేవా కాలం చదివారు. సాయంకాలం సీతా లక్ష్మణ సమేతుడై రామచంద్రస్వామి మహా మండపంలో శేష వాహనంపై అదిస్తింపజేశారు.షోడశ ఉపచారాలను అర్చకులు జరిపారు. హుజూర్నగర్ కు చెందిన గీతా గోవిందంభజన మండలి సభ్యులు ఆలపించిన కీర్తనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా నాగలక్ష్మి పాడిన రానీ కారణమేమి రా పాట వీనులు విందుగా సాగింది. గాయకులు గోవిందు, నరసింహ పాడిన పాటలు ఆద్యంతం భక్తి పారవశ్య%శీ%తో సాగాయి. ఇట్టి కార్యక్రమంలో భజన మండలి సభ్యులు గోవిందు, సరోజిని, నాగలక్ష్మి, కోటమ్మ, లక్ష్మీ, కవిత, శ్రీనివాస్ రావు, శ్రీనివాస్ రెడ్డి, నరసింహ, నాగరాజు స్థానిక భక్తులు వీరస్వామి, రాజ్యం, సైదులు, వెంకన్న, ఇంకా చిన్నారులు పాల్గొన్నారు. చివరిగా అర్చకులు స్వామివారి శేష వస్త్రంతో గాయకులను సన్మానించారు.

## రాజ్య సభ సభ్యురాలు, కేంద్ర మాజీ మంత్రి వర్యులు ఫైర్ బ్రాండ్ రేణుకచౌదరిని మర్యాద పూర్వకంగా కలిసిన ఇల్లూరు గ్రామ నూతన సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్.,**



ఈరోజు మాజీ కేంద్ర మంత్రివర్యులు ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి గారి నివాసంలో ఇల్లూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన చేకూరి ఆదిలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శ్రీమతి రేణుక చౌదరి (యం పి )గారి ఆశీర్వచనాలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో జవ్వాజి ఆనందరావు & టీమ్ పాల్గొన్నారు

# ఇంద్రనగర్ సర్పంచ్ అంబాల రాజ్‌కుమార్‌ను పరామర్శించిన చిట్యాల ప్రకాష్

**●తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్యాల ప్రకాష్**



ఎల్కతుర్తి డిసెంబర్ 29 (జనసముద్రం)

ఇంద్రనగర్ గ్రామ సర్పంచ్ అంబాల రాజ్‌కుమార్ తండ్రి అంబాల మొగులయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం అత్యంత బాధాకరమని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్యాల ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రాజ్‌కుమార్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దళిత సామాజిక మాదిగ కుటుంబానికి చెందిన అంబాల రాజ్‌కుమార్ నూతనంగా సర్పంచ్‌గా ఎన్నికైన మూడు,నాలుగు రోజుల వ్యవధిలోనే తన తండ్రిని కోల్పోవడం దురదృష్టకరమని చిట్యాల ప్రకాష్ అన్నారు. మొగులయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, కుటుంబ సభ్యుల పరిస్థితులను అడిగి తెలుసుకుని తన విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, మొగులయ్య ఎంతో చురుకైన వ్యక్తి అని, రాజ్‌కుమార్ సర్పంచ్‌గా ఎన్నికైన సందర్భంగా నిర్వహించిన ఊరేగింపులో కూడా ఎంతో ఆనందంగా పాల్గొన్నారని గుర్తు చేసుకున్నారు. ఒక శుభ సందర్భంలోనే భగవంతుడు తమ తండ్రిని దూరం చేయడం తమను తీవ్రంగా కలచి వేసిందని చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు.

చిట్యాల ప్రకాష్ మాట్లాడుతూ, మొగులయ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ వారి కుటుంబంపై ఉంటాయని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ రాజ్‌కుమార్ ప్రజాసేవలో ముందుకు సాగాలని ధైర్యం చెప్పారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.

ఈకార్యక్రమంలో ముల్కనూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అంబేద్కర్ సంఘం ఉత్సవ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజు, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, బీసీ సంఘం నాయకులు వేముల జగదీష్‌తో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు, అన్నదమ్ములు తదితరులు పాల్గొన్నారు.

# జీవో 252లోని లోపాలను సవరించాలి

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 29
రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్
రెడ్డిమల్ల నర్సయ్య



కలెక్టర్ కు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతి

సిరిసిల్ల డిసెంబర్ 29 రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మీడియా అక్రిడిటేషన్ జీవో ఎంఎస్ నెం 252 లోని లోపాలను సవరించాలని గ్రామీణ జర్నలిస్టులకు చిన్న పత్రికలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని కోరుతూ జిల్లా కలెక్టర్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్‌కు ఎన్ యు జె ఐ యూనియన్ ప్రెస్ క్లబ్
ఆధ్వర్యంలో
వినతి పత్రం అందించారు మాట్లాడుతూ గ్రామీణ విలేకరుల విద్యార్హతపై సడలింపు నివ్వాలని అక్రిడిటేషన్ కార్డుల కోతను నివారించాలన్నారు యూనియన్ల గుర్తింపులో సిండికేట్ విధానం పోవాలని చిన్న పత్రికల మనుగడను కాపాడాలని తెలిపారు సంక్షేమ నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు
పై అంశాలను పరిగణనలోకి తీసుకుని జీవో 252 లోని జర్నలిస్ట్ వ్యతిరేక నిబంధనలను సవరించేలా రాష్ట్ర ప్రభుత్వానికి ఐ అండ్ పీఆర్ కమిషనర్ సిఫార్సు చేయాలని కోరారు జిల్లా స్థాయిలో విచక్షణా అధికారాలతో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరారు.

# వివిధ దొంగతనాలలో ఇద్దరు దొంగలు అరెస్ట్

**●నిందితుల వద్ద 1150 గ్రాముల గంజాయి పట్టివేత**

**●చొప్పదండి పోలీసులను అభినందించిన రూరల్ ఏసిపి జి.విజయ్ కుమార్**




చొప్పదండి(జన సముద్రం న్యూస్):

తేదీ:29 సోమవారం రోజున ఉదయం 9గంటల నుండి చొప్పదండి ఎస్సై ఎన్. నరేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గుమ్లాపూర్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మోటార్ సైకిల్ పై ఇద్దరు వ్యక్తులు రాగా వాహనాల తనిఖీలలో భాగంగా వారిని తనిఖీ చేయగా వారి వద్ద 1150 గ్రాముల గంజాయి పట్టుబడింది.

అరెస్ట్ అయిన నిందితులు.. రామ్ టైంకి శివప్రసాద్ ప్రకాష్, వయస్సు 28 ఎస్సీ నేతకానీ చొప్పదండి. మరియు గోగులకొండ మహేష్, వయస్సు23 కమ్మరి భూపాలపట్నం వారిని విచారించగా తెలిసింది వీరిద్దరితో పాటు జూలపల్లికి చెందిన నీరుమట్ల అజయ్ తో కలసి గంజాయిని మహారాష్ట్రలోని చంద్రాపూర్ నుండి తక్కువ ధరలకు తీసుకొని వచ్చి చొప్పదండి ప్రాంతంలో ఎక్కువ ధరకు విక్రయిస్తూ వచ్చిన సొమ్ముతో జల్సాలు చేస్తున్నట్లు తెలిసింది.

అలాగే వీరు జిల్లాలోని పలు ప్రాంతాలలో చొప్పదండి, కరీంనగర్ రూరల్, తిమ్మాపూర్, రామడుగు గంగాధర పోలీస్ స్టేషన్లో పరిధిలో ట్రాన్స్ఫార్మర్ దొంగతనం చేసి వాటి నుండి వచ్చే కాపర్ ను చొప్పదండిలో గల స్క్రాప్ రిసీవర్ యజమాని అనుమల్ల మల్లేశంకు విక్రయించినట్లు, అలాగే కరీంనగర్ 2టౌన్ పరిధిలో గల శర్మనగర్ లో బైక్ దొంగతనం చేసి ఆర్నకొండలో మోదుంపల్లి శేఖర్ కు అమ్మినట్లు ఒప్పుకోగా వాటిని రికవరీ చేయడం జరిగింది.

**రికవరీ వివరాలు**

రికవరీగా 1150 గ్రాముల గంజాయి, కాపర్ వైర్ (అందాజ 12కిలోల 58 గ్రాములు) మరియు
ఒక హీరో స్ప్లెండర్ బైక్ లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

నిందితుల్లో ఒకరైన రామ్ టైంకి శివ పై గతంలో వేములవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక బైక్ దొంగతనం, హౌస్ బ్రేకింగ్ కేస్ మరియు చొప్పదండి పరిధిలో కాపర్ దొంగతనం కేసు ఉండగా, గోగులకొండ మహేష్ పై కాపర్ దొంగతనం కేసు కలదు. పరారీలో ఉన్న మరో నిందితుడు జూలపల్లికి చెందిన నేరుమట్ల అజయ్ పై వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులు ఉన్నట్లు తెలిసింది.

ఈ కేసుల చేదనలో భాగంగా కృషి కేసిన సిఐ చొప్పదండి ఎ. ప్రదీప్ కుమార్ గారిని, చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి, ఏ.ఎస్ఐ. ఫసియుద్దీన్ పోలీస్ కానిస్టేబుళ్లు అనిల్ కుమార్, సృజన్, భార్గవ్, అరవింద్ లను కరీంనగర్ రూరల్ ఏసిపి జి.విజయ్ కుమార్ గారు అభినందించినారు.

# ముందస్తుగా మాజీ సర్పంచుల అరెస్ట్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా
ప్రతినిధి డిసెంబర్ 29:



పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని మాజీ సర్పంచుల ఆందోళన కొనసాగుతోంది. మాజీ సర్పంచుల సంఘం పిలుపుమేరకు హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడిని దృష్టిలో పెట్టుకొని జైపూర్ మండలంలోని పలువురు మాజీ సర్పంచ్ లను స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అరెస్టయిన మాజీ సర్పంచులు గణేష్, సమ్మయ్య, సారయ్య, పాపిరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో సొంత డబ్బులతో అభివృద్ధి పనులు చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించే తమని అరెస్టుచేసి వారి ఆత్మగౌరవాన్ని కించపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయబద్ధంగా తమకు రావలసిన బిల్లులను, బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.

# ఒక్క రూపాయికే నల్ల కనెక్షన్

**గ్రామంలో ఆడపిల్ల పుడితే రూ. 2016 డిపాజిట్**

**వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కురిక్యాల గ్రామపంచాయతీ పాలకవర్గం**



చొప్పదండి(జనసముద్రం న్యూస్)

చొప్పదండి నియోజకవర్గంలో
గంగాధర మండలం కురిక్యాల గ్రామ పంచాయతీ పాలకవర్గం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కదారి రేణుక అధ్యక్షతన పాలకవర్గం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకవర్గం పలు తీర్మానాలను ఆమోదించారు. గ్రామంలో కొత్తగా నల్ల కనెక్షన్ తీసుకునేవారు కేవలం ఒక్క రూపాయి చెల్లిస్తే కనెక్షన్ ఇస్తామని, గ్రామంలో ఆడపిల్ల పుడితే రూ. 2016 ఫిక్స్ డిపాజిట్ చేస్తామని పాలకవర్గం తీర్మానం చేసింది. వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని గ్రామస్తులు అభినందించారు.

# పశు వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా
ప్రతినిధి డిసెంబర్ 29:



గ్రామాల్లో నిర్వహించి పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జైపూర్ పశు వైద్యాధికారి డా,,వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం శెట్టిపల్లిలో సర్పంచ్ జాగటి స్వరూప తో కలిసి మేకలు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని పశువైద్య సిబ్బంది చేపట్టారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ 3500 జీవాలకు ఉచితంగా నట్టల నివారణ మందులు వేశామని తెలిపారు.పశువులకు ఉచిత మందుల పంపిణీనీ పాడి రైతులు వినియోగించుకోవలన్నారు.పశువుల్లో వ్యాధి నివారణ చర్యల కోసం ప్రభుత్వం అందించే చేయూత ద్వారా ఆర్థికంగా భారం తగ్గించుకోవాలని పశుపోషకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ శృతిలయ, ప్రభాకర్, మహేందర్ పాల్గొన్నారు.

# భీమారం కొత్తచెరువు హద్దులు నిర్ణయించండి,,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా
ప్రతినిధి డిసెంబర్ 29:



భీమారం మండల కేంద్రంలోని కొత్తచెరువు ఆక్రమణకు గురవుతుందని, ఈ ఆక్రమణను అరికట్టాలని జిల్లా కేంద్రంలోని ప్రజావాణిలో స్థానిక బిఆర్ఎస్ నాయకుడు వేముల శ్రీకాంత్ గౌడ్ వినతిపత్రం సమర్పించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తచెరువు కింద దాదాపుగా 500 నుండి 1000 ఎకరాలు సాగు చేస్తున్నారని అన్నారు. కావున కొత్తచెరువు ఆక్రమణ కు గురికాకుండా చూసే బాధ్యత అందరిని తెలిపారు. కాబట్టి తక్షణమే రెవిన్యూ మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ల ఆధ్వర్యంలో కొత్త చెరువు మరియు దాని శిఖం భూమి జాయింట్ సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేసి కబ్జా నుండి రక్షించాలని జిల్లా పాలనధికారి కుమార్ దీపక్ కి ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించాడు.

# భద్రాద్రిలో ఘనంగా రాములోరి తప్పోత్సవం.

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 29
బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.





వైకుంఠ ఏకాదశి దశావతార మహోత్సవాల సందర్భంగా సోమవారం పవిత్ర గోదావరి నదిలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారు తెప్పోత్సవంలోహంస వాహనంపై విహరించారు. రామాలయం నుండి పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య పవిత్ర గోదావరి నది వద్దకు చేరుకున్న శ్రీసీతా రామచంద్ర స్వామి వారు విద్యుత్ దీపాలంకరణలతో అలంకరించిన హంస వాహనం పైకి చేరుకున్నారు. హంస వాహనంపై వేంచేసిన స్వామివారికి అర్చకులుపూజాది కాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు గోదావరి నదిలో హంస వాహనంపై విహరించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించిన భక్తులు జైశ్రీరామ్ జై జై భద్రాచలం సీతా రామ్, గోదావరి మాతకు జై జై అంటూ పెద్ద పెట్టున్న స్వామి వారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా వానసంచా వెలుగులు భక్తులను ఆకర్షించాయి.
ఈ మహత్కార్యంలో
స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, జిల్లా అధికారులు దేవాలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి పట్టణ కేంద్రానికి చెందిన పెద్దెల్లి సుధీర్ అనే వ్యక్తి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం గారి ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేల రూపాయలు(5000) ఆర్థిక సహాయం అందించిన చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్, మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి, ఎండి చాన్ పాషా, కళ్యాణపు శ్రీనివాస్, స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సెంటినరీ బాప్టిస్ట్ చర్చి పోనుగోడు యూత్ కమిటి ఎన్నిక

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 30
సూర్యాపేట జిల్లా హుజూర్నగర్
నియోజకవర్గం రిపోర్టర్ అలవాల
రవికుమార్



ఈ రోజు పొనుగోడు బాప్టిస్ట్ చర్చి లో యూత్ కమిటి ఎన్నిక జరిగింది.సంఘం లోనూ యూత్ సభ్యులందరూ బ్యాలెట్ పేపర్ ద్వారా యూత్ అధ్యక్షుణ్ణి ఎన్నుకున్నారు అధ్యకుడిగా మీసాల రాజేష్. ఉపా అధ్యక్షుడిగా నందిపాటి ప్రశాంత్.. జెనరల్ సెక్రటరీ మామిడి రాజు... కోశాధికారి ఇరుగు అనిల్.. జాయింట్ సెక్రటరీ చిటికెల రాహుల్... ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆదూరి సాయి.. కార్యవర్గ సభ్యులు గా రాం ప్రశాంత్ పంగ రాజు పంగ క్రాంతి పగిడిమాని అజయ్ నందిపాటి లోకేష్ బ్యాలెట్ పేపర్ ద్వారా వీరిని ఎన్నుకోవడం జరిగింది
ఎలక్షన్ అధికారులుగా నందిపాటి ప్రేమానందం ఇరుగు అనిల్ నిధులు నిర్వహించారు గెలుపొందివారి కి కాపరి పాస్టర్ కె. జె ఉదయ్ బాబు గారు నియామకపాత్రాలు అందించారు..ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన యూత్ అధ్యక్షుడు మీసాల రాజేష్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తా అని తెలియజేశారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం





**ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్, డిసెంబర్ 29:**
ఒంటిమిట్ట జడ్పీటిసి అద్దలూరు ముద్దుకృష్ణారెడ్డిఆధ్వర్యం లో ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలతో పాటు రాజంపేట నియోజకవర్గాన్ని కడప జిల్లాలో కలపడంపై కూటమినేతలు సోమవారం కోదండ రామాలయ వెనుకవైపున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ రాజంపేట టిడిపి ఇన్చార్జ్ జగన్ మోహన్ రాజు చిత్రపటాలకుపాలాభిషేకంచేసి సంబరాలు చేసుకున్నారు **ఈ సందర్భంగా** జడ్పిటిసి అద్దలూరు ముద్దుకృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోని కొనసాగించాలని 16 రోజులు పాటు జేఏసీ ఆధ్వర్యంలో చేసిన ఆందోళనకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించి ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను యధావిధిగా కడప జిల్లాలో కొనసాగించడం మండల వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు
ఎంపీటీసీ సుంకేసుల భాష మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలాన్ని కడప జిల్లాలో కొనసాగించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మంత్రి లోకేష్ కు రాజంపేట టిడిపి ఇన్చార్జి జగన్మోహన్ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు ఒంటిమిట్ట తో పాటు రాజంపేట నియోజకవర్గంకడప జిల్లాలో కొనసాగేలా జగన్మోహన్ రాజు విశేష కృషి చేశారన్నారు.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొబ్బిలి రాయుడు గఫార్ రెహమాన్ శ్రీహరి తదితరులున్నారు

# దుర్గి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన లింగా బ్రహ్మయ్య కు ఘన సత్కారం చేసిన ముటుకూరు టీడీపీ ఎస్సీ(మాదిగ) నాయకులు



**జనసముద్రంన్యూస్, దుర్గి, డిసెంబర్ 29**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని దుర్గి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా సోమవారం బాధ్యతలు చేపట్టిన లింగా బ్రహ్మయ్యను ముటుకూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఎస్సి (మాదిగ) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేయటం జరిగింది.
**ఈ సందర్భంగా** ముటుకూరు గ్రామ తెలుగుదేశం పార్టీ ఎస్సీ నాయకులు మరియుదళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ..
ముటుకూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సౌమ్యుడు, విఆర్ ఓ గా పని చేసి అందరూ మన్ననలు పొందిన వ్యక్తి లింగా బ్రహ్మయ్య. దుర్గి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టటం గర్వంగా ఉందని, రైతు కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి, రైతుల సమస్యలపై పూర్తిగా అవగాహన కలిగిన వ్యక్తి బ్రహ్మయ్య అని,ఈ పదవికి సంపూర్ణంగా న్యాయం చేస్తాడని, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ అంటే రైతులకు, వ్యాపారస్తులకు వారధిగా ఉంటూ వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ వ్యవస్థ సజావుగా పారదర్శకంగా జరిగేలా చూసేవాడని అన్నారు.
భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు. అభినందనలుతెలియజేసిన వారిలో ముటుకూరు జడ్పీ హైస్కూల్ ఎస్ఎంసి కమిటీ ఛైర్మన్ కుక్కమూడి మరియదాసు, టిడిపి ఎస్సీ నాయకులు కుక్కమూడి దానియేలు, కుక్కమూడి ఏసోబు, కుక్కమూడి పెద్ద కోటేశ్వరరావు, కుక్కమూడి బద్రి,మాచర్ల వసంత్, మాచర్లసామేలు,మాచర్లదేవదానం,మాచర్లలూకా,మాచర్ల యోహాను తదితరులు ఉన్నారు.

# లింగా బ్రహ్మయ్య కి, మునుగోటి సత్యనారాయణ కి శుభాకాంక్షలు తెలియజేసిన కారంపూడి టీడీపీ నాయకులు





**జనసముద్రంన్యూస్, దుర్గి, కారంపూడి, డిసెంబర్ 29**
పల్నాడు జిల్లా దుర్గి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టిన లింగా బ్రహ్మయ్య కి, వైస్ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మునుగోటి సత్యనారాయణ కి కారంపూడి పట్టణ టిడిపి నాయకులు చప్పిడి రాము, కటికల బాలకృష్ణ , తండా మస్తాన్ జానీ పూల బొకేలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించిఅభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుండెపోటు తో కన్నుమూసిన లెనిన్ బాబు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 29**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని పిడబ్ల్యూడి కాలనీలో నివాసం ఉంటున్న మాజీ కౌన్సిలర్ కొండూరు లెనిన్ బాబు సోమవారం గుండెపోటుతో మరణించారు. ఆయన మృతి పట్ల పలువురు టీడీపీ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# లింగా బ్రహ్మయ్య కి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన కొమెర దుర్గారావు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 29**
పల్నాడు జిల్లా దుర్గి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా లింగా బ్రహ్మయ్య కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు పూల బొకే అందజేసి, శాలువాతో సత్కరించి, తన హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో 63వ బూత్ ఇంచార్జ్ షేక్ జానీ భాష పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాభీష్టం గెలిచింది

- ఒంటిమిట్ట-సిద్ధవటం కడప జిల్లాలోనే కొనసాగింపు
- రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర?యం
- జేఏసీ పోరాటానికి విజయం
- ఒంటిమిట్టలో అంబరాన్ని అంటిన సంబరాలు




**జనసముద్రం న్యూస్, డిసెంబర్ 29:**
ఒంటిమిట్ట : ప్రజల మనోభావాలకు పట్టం కట్టి, ప్రజాభీష్టాన్ని గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఒంటిమిట్ట, సిద్ధవటం మండల ప్రజల్లో ఆనందోత్సాహాలను నింపింది. ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలని రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకోవడంతో ఒంటిమిట్ట మండలంలో సంబరాలు అంబరాన్ని అంటాయి.
జేఏసీ ఆధ్వర్యంలో భవనాసి రాందాసు, పాటూరు గంగిరెడ్డి, దున్నుతుల రఘురాం రెడ్డి, ముదుగుల నరసింహులు,శ్రీహరి,మునగపాటిరమణ, బాలరాజు శివరాజు, మల్లేష్ యాదవ్, వెంకటేశు,బాణాల హరి తదితరులు పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ప్రజలు ఒకరినొకరు అభినందించుకుంటూ, "ప్రజల మాటే గెలిచింది", "ప్రభుత్వానికి ధన్యవాదాలు" అంటూ నినాదాలతో హోరెత్తించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
నెలరోజులుగా ఉత్కంఠ – ప్రాథమిక గెజిట్‌తో మొదలైన ఆందోళననెలరోజుల క్రితం ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను రాయచోటి కేంద్రంగా గల అన్నమయ్య జిల్లాలో చేర్చుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక గెజిట్ విడుదల చేసింది.
దీనిపై అభ్యంతరాలుఉంటే జిల్లా కలెక్టర్‌కు తెలియజేయాలని సూచించింది.
ఈ గెజిట్ వెలువడిన వెంటనే ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలలో ఒక్కసారిగా ఆందోళనలు మిన్నంటాయి. కడప జిల్లాతో చారిత్రక,సాంస్కృతిక, ఆర్థిక అనుబంధాలు ఉన్నాయని, పరిపాలనపరంగా కూడా కడప జిల్లాలోనే ఉండటం తమకు అనుకూలమని ప్రజలు స్పష్టం చేశారు.
జేఏసీ ఆధ్వర్యంలో ఉద్ధృత పోరాటం
ప్రజాస్వరంప్రభుత్వానికి చేరింది. జేఏసీ ఆధ్వర్యంలో ప్రజలు శాంతియుతంగా, క్రమబద్ధంగా ఉద్యమానికి శ్రీకారంచుట్టారు. రిలేనిరాహారదీక్షలు, భారీ ర్యాలీలు, వినతి పత్రాల సమర్పణ, ప్రజా సమావేశాలు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతులు వంటి అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలు తమ వ్యతిరేకతను స్పష్టంగా తెలియజేశారు.
"ఒంటిమిట్ట--సిద్ధవటం మండలాలు కడప జిల్లాలోనే ఉండాలి" అన్న నినాదం ఉద్యమానికి కేంద్రబిందువుగా మారింది. జేఏసీ నాయకులు ప్రజల మనోభావాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి, ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపారు.
ఈ క్రమంలో ప్రజల ఏకగ్రీవ అభిప్రాయం ప్రభుత్వ దృష్టికి స్పష్టంగా చేరింది.
ప్రజాభీష్టానికి పట్టం – మంత్రివర్గం కీలక నిర్ణయం ప్రజా వ్యతిరేకతను, ప్రజల మనోభావాలను సానుకూలంగా పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం చివరకు కీలక నిర్ణయం తీసుకుంది.
రాజంపేట నియోజకవర్గాన్ని కడప జిల్లాలో చేర్చుతూ, ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.
ఈ నిర్ణయం ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల మాటకు ఉన్న విలువను మరోసారి చాటిచెప్పింది.
ప్రజల అభిప్రాయాలను గౌరవించి, సమస్యను శాంతియుతంగా పరిష్కరించిన ప్రభుత్వ వైఖరిపై అన్ని వర్గాల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.
ప్రభుత్వ నిర్ణయానికి హర్షం – సంబరాల్లో ఒంటిమిట్ట మంత్రివర్గ నిర్ణయం వెలువడిన వెంటనే ఒంటిమిట్ట మండలమంతా పండుగ వాతావరణం నెలకొంది.
బాణసంచా పేల్చుతూ, మిఠాయిలు పంచుతూ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ "ఇది జేఏసీ నాయకుల విజయం కాదు ఇది ప్రజల విజయం ప్రజల ఐక్యతకు దక్కిన ఫలితం" అని పేర్కొన్నారు.
ప్రజాస్వామ్యానికి నిలువెత్తు నిదర్శనం
ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రజల మాటను విని, సమస్యను సానుకూలంగా పరిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌నాయకత్వానికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.
జేఏసీ కృషి ఫలించింది.
నెలరోజుల పాటు సాగిన ఉద్యమం చివరకు సఫలమైంది.
జేఏసీ కృషి ఫలించి, ప్రజాభీష్టమే తుది నిర్ణయంగా మారింది. ఒంటిమిట్ట–సిద్ధవటం ప్రజల ఐక్యత, సహనం, పట్టుదల రాష్ట్ర స్థాయిలో గుర్తింపును పొందింది.
ఇది ప్రజల సంకల్పం – ప్రభుత్వ నిర్ణయం

# పోలవరం జిల్లా కేంద్రంగా జిల్లా చేయాలని చేసిన బంద్ విజయవంతం.





**ఏలూరు జిల్లా, పోలవరం,**
**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 30( ప్రతినిధి సురేష్):**
పోలవరంకేంద్రంగా,పోలవరం జిల్లా ఏర్పాటు చేయాలని జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం బంద్ ప్రశాంతంగా,విజయవంతంగా ముగిసింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇరిగేషన్, వెలుగు తదితర ప్రభుత్వ కార్యాలయాలు మూసివేశారు. ప్రధాన రహదారులలోని వ్యాపారస్తులు స్వఛ్ఛందంగా తమ షాపులను మూసి బంద్ లో పాల్గొన్నారు. మెయిన్ బజార్ అంతా నిర్మానుషంగా మారాయి. పోలవరం జిల్లా సాధిస్తామని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.
ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి జిల్లా సాధన సమితి కన్వీనర్ నాళం గాంధీ, బుగ్గామురళీకృష్ణలు మాట్లాడుతూ ప్రభుత్వాలు పోలవరం ప్రాంత వాసులకు తీరని అన్యాయం చేస్తున్నాయన్నారు.
పోలవరం ప్రాజెక్టు వలన ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామల అవుతుందని, దానితోపాటు పోలవరం ప్రాంతం కూడా అభివృద్ధి చెంది ఉపాధి అవకాశాలు ఉంటాయని ఆనందించామన్నారు. కాని అభివ ృద్ధి అందని ద్రాక్ష అయిందన్నారు. ఉపాధి లేక,కనీసం కూలీ పనులు దొరకక పొట్ట చేత పట్టుకుని వలసలు వెళ్లే దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.
అప్పుల ఊబిలో కూరుకు పోయారు అని చెప్పారు. ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ లు ఇచ్చిన హామీ మేరకు పోలవరం జిల్లా కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.
పోలవరం జిల్లాలో పోలవరం లేకపోవటం హాస్యస్పదమని జల్లేపల్లి వెంకటనరసింహరావు (జె.వి),కొటంరాజు రాంబాబు ఎద్దేవా చేశారు.
పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులందరూ ఉమ్మడి ఉభయగోదావరికిచెందిఉన్నారనితెలియజేశారు. వీరికి పునరావాసగ్రామాలుగాకొయ్యలగూడెం,జీలుగుమిల్లి, బుట్టాయిగుడేం, జంగారెడ్డిగూడెం మండలాలో కేటాయించారన్నారు. తూర్పుగోదావరి జిల్లాలోని ముంపుగ్రామల వారికి కూడా పోలవరం నియెజక వర్గంలో కేటాయించారని తెలియజేశారు. పోలవరం ప్రాజెక్టులో ముంపు గ్రామాలన్నీ అభివృద్ధి పరచడానికి పోలవరం జిల్లా ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని గుర్తు చేశారు.
పోలవరం ప్రజలు త్యాగ మూర్తులని కొనియాడారు. వందలాది ఎకరాల్లో భూమిని ప్రభుత్వం భూసేకరణ చేసిందని తెలియజేశారు.
దీంతో వ్యవసాయ భూమి గణనీయంగా తగ్గిపోయింద న్నారు. రైతులు కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాని ప్రభుత్వం పోలవరంకు మొండి చేయి చూపించడం తగదన్నారు. పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి వరం అయితే పోలవరంకు మాత్రం శాపంగా మారిందన్నారు. ప్రాజెక్ట్ తో రాష్ట్రం సశ్యశామలం అవుతుండడం సంతోషమన్నారు. కాని ఈ ప్రాంత ప్రజల జీవితాలు బీడు వారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి జీవన ప్రమాణాలు దిగజారి పోతున్నాయి అన్నారు నిర్వాహకులు అభివృద్ధి పరచాలంటే కచ్చితంగా పోలవరం జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టులో ఉమ్మడి తూర్పు ,పశ్చిమగోదావరి ముంపు గ్రామ నిర్వాసితులకు మధ్యస్థంగా సమాన దూరంలో అందుబాటులో ఉంటుందని వివరించారు. పోలవరం జిల్లా కేంద్రం చేసే వరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దశలవారీగా ఉద్యమాన్ని ఉధ ృతం చేస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో ముత్యాల రాంబాబు,సొబ్బన మోహన్,మిడియంవెంకటస్వామి,కోరసిక నాగబాబు, మిర్యాల ఆంజనేయులు, సంగినిడి రాము, కోరసిక శీను, కంభంపాటి గోపి, కొణతాల సురేష్ బాబు, రేలంగి సూర్యచంద్రం,తూరం సాయి,కొమ్ముశెట్టి వెంకటేశ్వరరావు,కోరసిక శ్రీను అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

# పెద్ద సంఖ్యలో మోడీ మన్ కీ బాత్ వీక్షించిన రాగంపేట ప్రజలు



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
చొప్పదండి మండలం రాగం పట గ్రామంలో ప్రతీ నెలచివరి ఆదివారం వచ్చే మోడీ గారి మన్ కీ బాత్ రికార్డెడ్ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో ప్రజలు బిజెపి నాయకులతో కలసి ఆదివారం రాత్రి పొద్దుపోయిన తర్వాత వీక్షించారు. ఈ సందర్భంగా బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఒకవైపు ఉపాధి హామీ పని దినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచితే కాంగ్రెస్ నాయకులు మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ ఎత్తివేస్తుందని ప్రచారం చేయడం హాస్యాస్పదమని అన్నారు
బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు స్థానిక తాజా మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్లాపూర్ తాజా మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, బిజెపి మండల, పట్టణ అధ్యక్షులు మొగిలి మహేష్, చిల్లా శ్రవణ్, అర్నకొండ తాజా మాజీ ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, బైరగొని కిట్టు గౌడ్, మొగిలి సారయ్య, తాటికొండ కుమార్, మేకల కనకయ్య, వార్డు సభ్యులు శిరవేణి మల్లేశం, శిరవేణి సంపత్, శిరవేణి సంతోష్, గుండె వెంకటేష్ గసిగంటి రవి, గడ్డం రమేష్, శ్రీపాద రవీందర్, రాపల్లి శ్రీనివాస్, దయాల శేఖర్, వెంకటరమణ, మొగిలి మహేష్ , పొలవేణి సంతోష్, తమన వేణి శ్రీనివాస్, ఏలిగేటి సదయ్య, దుష్యంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మనందరెడ్డి పర్యటన షెడ్యూల్ వివరాలు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 29:**

ఉదయం 8.30 నిమిషాలకు 10వ వార్డు గౌడ కాలనీలో జరిగే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ఉదయం 10 గంటలకు మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్ టీడీపీ ఆఫీస్ లో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బూత్, యూనిట్, క్లస్టర్ ఇంచార్జులు, గ్రామ, వార్డు స్థాయి టీడీపీ కార్యకర్తలు, నాయకులకు అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు చే సంతకం చేసిన ప్రశంసా పత్రాలు అందజేసే కార్యక్రమంలో పాల్గొంటారని శాసన సభ్యుల వారి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

# లింగా బ్రహ్మయ్య కి శుభాకాంక్షలు తెలియజేసిన పి.బ్రహ్మయ్య యాదవ్

**జనసముద్రంన్యూస్, దుర్గి, డిసెంబర్ 29**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా సోమవారం బాధ్యతలు చేపట్టిన లింగా బ్రహ్మయ్య కి ముటుకూరు గ్రామానికి చెందిన పి.బ్రహ్మయ్య యాదవ్ పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్త దేశం శ్రీనివాసరెడ్డి, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# లింగా బ్రహ్మయ్య ని శాలువాతో సత్కరించిన షేక్ మదార్ సాహెబ్

**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 29**

దుర్గి మిర్చి యార్డ్ ఛైర్మన్ గా సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన లింగా బ్రహ్మయ్య ని మాచర్ల పట్టణ మున్సిపల్ఛైర్మన్షేక్మదార్సాహెబ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించటం జరిగింది.

# యు.రామకృష? , డి.మల్లయ్య నాయక్ కృషి తో...

## ఎమ్మెల్యే బ్రహ్మనందరెడ్డి చేతులు మీదుగా 50,990రూ.ల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, డిసెంబర్ 29**




ఏపీ లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కనీవినీ ఎరుగని రీతిలో సీఎం రిలీఫ్ ఫండ్ ని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని శ్రీరాంపురం తండా గ్రామానికి చెందిన పాతలావత్తు వెంకటేశ్వర్లునాయక్ కి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెక్కు ఇవ్వడం జరిగింది. ఒక నాలుగు నెలల క్రితం గుంటూరు రమేష్ హాస్పటల్ లో జరిగినటువంటి శస్త్ర చికిత్స అనంతరం ఒక రెండు లక్షల ఖర్చు అవడం జరిగింది. శ్రీరాంపురం తండా యువ నాయకులు యు.రామక ృష్ణ, వెల్దుర్తి మండలం టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశావత్ మల్లయ్య నాయక్ ల క ృషి తో ఈ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని శ్రీరాంపురం తండా గ్రామానికి చెందినటువంటి పాతలావత్తు వెంకటేశ్వర్లు నాయక్ కు మాచర్ల శాసనసభ్యులు, పల్నాటి పులి జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతుల మీదుగా అక్షరాల 50,990 రూపాయలు చెక్కుని అందజేయడం జరిగింది.

# ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లకు శుభాకాంక్షలు తెలియజేసిన అల్లం బ్రహ్మారెడ్డి



**జనసముద్రం న్యూస్, డిసెంబర్ 29**

పల్నాడుజిల్లా దుర్గి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన లింగా బ్రహ్మయ్య కి మరియు వైస్ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మునుగోటి సత్యనారాయణ కి పాలువాయి సొసైటీ ఛైర్మన్ అల్లం బ్రహ్మారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ కురుమ సంఘంఆధ్వర్యంలో స్కిల్ ఎడ్యుకేషన్ నైపుణ్యం పొందిన విద్యార్థులకు సత్కరించి అవార్డు ప్రధానం







**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

హైదరాబాద్ లోని అఫ్జల్ గంజ్ లో కురుమ సంఘం తెలంగాణ స్కిల్ ఎడ్యుకేషన్ కమిటీ ఆధ్వర్యంలో నైపుణ్యం పొందిన విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అవార్డులు ప్రధానం చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో కురుమ సంఘం ట్రస్ట్ ఛైర్మన్ ఎగ్గే మల్లేశంకురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ,తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు క్యామ మల్లేశం కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ యువజన నాయకులు అస్లాం జన్మదిన వేడుకలు

**యాదాద్రి భువనగిరి జిల్లా (డిసెంబర్.29)జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టి యువజన నాయకులు ఎండీ.అస్లాం బాసిత్ జన్మదినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టి రాష్ట్ర నాయకులు,బీబీనగర్ మాజీ ఎంపిపి, జెడ్పీటిసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు,మాజీ ఎంపిటీసీ గోలి నరేందర్ రెడ్డి శాలువాతో సన్మానించి,కేకు కట్ చెపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసుల అంజనేయులు గౌడ్,మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ.అక్బర్,ఉపసర్పంచ్ గోలి నరసింహ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ ఎండీ.దస్తగిరి,వార్డు సభ్యులు నెల్లుట్ల శ్రీశైలం,బుర్రి సుదర్శన్,సోమ శివ కుమార్,పిట్టల శ్రీనివాస్,గోలి సంతోశ్ రెడ్డి,పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్,అధ్యక్షులు ఎండీ.మోయిన్,ఉపాధ్యక్షులు తుమ్మల నరసింహ రెడ్డి,ఎలుగుల నరేందర్,కాసుల సాయి,ఉండింటి శ్రీదర్,ఎండీ.మస్తాన్, ఎండీ.జహంగీర్,గొలనుకొండ శ్యామ్,మలేష్ ముదిరాజ్,నకీర్తి సహదేవ్,అకుల భరత్,ఉట్కూరి నాని తదితరులు పాల్గొన్నారు.

# కొండంత భక్త జనం.. శ్రీనివాసునికి ప్రదక్షిణం.



గిరి ప్రదక్షిణతో జనసంద్రముగా మారిన శ్రీవారి క్షేత్రం.



శ్రీవారి ప్రచార ధర్మ రథం.



గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తులు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 29 ద్వారకా తిరుమల.**

శేషచలం కొండపై స్వయంభుగా దర్శనమిచ్చి కలియుగ ప్రత్యక్ష దైవంగా భక్తుల మనసుల్లో కొలువుదీరిన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి క్షేత్రంలో దివ్య ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని జరిగిన స్వామి వారి గిరి ప్రదక్షిణ మహోత్సవం సోమవారం వైభవోపేతంగా జరిగింది . ఏటా ముక్కోటి ఏకాదశి పర్వదినం ముందురోజున భక్తులు ద్వారకా తిరుమల గిరి ప్రదక్షిణ చేయడం ఇక్కడ సాంప్రదాయం. గజలక్ష్మి ,గుర్రాలు, ముందు నడుస్తుంటే ప్రచార వాహనంపై కొలువు తీరిన స్వామి వారు ఉభయదేవేరులు, కలిసి క్షేత్రపురవీధుల్లో ఊరేగారు. స్వామివారి పాదుకా మండపం వద్ద నుండి ఆలయం అనువంశిక ధర్మకర్త ఛైర్మన్ నివృత రావు, ఈవో ఎన్. వి సత్యనారాయణమూర్తి జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణంలో పుష్పరథంలోకొలువు తీరిన స్వామివారి అమ్మవారు ప్రత్యేక అలంకరణతో ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీవారి పుష్ప రథంపాదుకా మండపం నుంచి బయలుదేరగా.. భక్తజనసంద్రోహం అనుసరించింది.

ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కోలాట భజనలు, వెంకటేశ్వర స్వామి వారి వేషధారణ చేసిన ఇంత ఆకర్షణ ఉండటం మరో ప్రత్యేకత ఈ వేషధారణ భక్తులను ఎంతగానో అలరించారు . గిరిప్రదక్షిణ వాహనంపై స్వామి అమ్మవార్లతో పాటు ఆలయ అర్చకులు, భక్తజనుల గోవింద నామస్మరణలతో, మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు,అర్చకులు,పండితులవేదమంత్రోచ్చారణల నడుమ స్వామి వారి గిరిప్రదక్షిణ సుమారు 5 కిలోమీటర్లు జరిగింది. మార్గమధ్యలో భక్తులకు పలుచోట్ల మంచినీళ్లు, ప్రసాదం, టీ ,కాఫీ, బిస్కెట్లు పాలు దేవస్థానం అధికారులు అందజేశారు.

ఆలయ తొలిమెట్టు వద్ద పలువురు స్వామి అమ్మవార్లకు హారతులని ఇచ్చారు.

అనంతరం క్షేత్రంలో తిరుగారు. స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఉంచి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలుచేశారు.ఆతర్వాత హారతులు సమర్పించారు. ఈ కార్యక్రమం అనంతరం అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి నిజరూప దర్శనం చేసుకున్నారు.

ఆలయ అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

# శ్రీవారి క్షేత్రం లో ముక్కోటి ఏకాదశి దర్శన ఏర్పాట్లను ఎస్పీ, ఎమ్మెల్యేతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 29 ద్వారకాతిరుమల.**

ముక్కోటి ఏకాదశి రోజున ప్రతీ ఒక్క భక్తుడుకి సంతృప్తికరమైన దర్శనం కలిగేలా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి **సందర్భంగా** భక్తులకు దర్శన ఏర్పాట్లను సోమవారం జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్ , గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం దేవాలయ అతిథి గృహంలో అధికారులతో దర్శన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే లతో కలిసి కలెక్టర్ సమీక్షించారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ**

ముక్కోటి ఏకాదశి రోజున శ్రీవారిని 35 వేల మందికి పైగా భక్తులు దర్శించుకునే అవకాశం ఉన్నందున, భక్తుల సంఖ్యను ద ృష్టిలో ఉంచుకుని అందుకు తగినవిధంగాప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాపటిష్టమైనభద్రతాఏర్పాట్లుచేయాలన్నారు. క్యూ లైన్లలో భక్తులు రద్దీ కారణంగా ఎలాంటి తోఫులాటలు లేకుండా జరగకుండా చూడాలని, గరిణీలు, చిన్న పిల్లలు, వయోవృద్ధులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు.

ఏ భక్తుడుకైన అనారోగ్యం కారణంగా అత్యవసర పరిస్థితి ఏర్పడితే తక్షణమే తీసుకోవలసిన చర్యలపై విధులలోఉన్న సిబ్బందికి అవగాహన కలిగించాలని, అంబులెన్స్, వైద్య సిబ్బంది ఉన్న ప్రదేశం గురించి విధినిర్వహణలో ఉన్నసిబ్బంది కితెలిసేలా చూడాలన్నారు.

క్యూ లైన్ లను సక్రమ నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఉచిత దర్శనం, 100, 200, 500 రూపాయల దర్శనాలకు ప్రత్యేక కౌంటర్లు, క్యూ లైన్లు ఏర్పాటుచేసి, క్యూ లైన్లలో రద్దీ లేకుండా చూడాలన్నారు.

భక్తులకుఎలాంటిఅసౌకర్యం కలగకుండా చూడాలని, భక్తుల సంఖ్యకు తగినవిధంగాత్రాగునీరు,టాయిలెట్లు ఏర్పాట్లుచేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు.

భక్తులు దర్శనానికి వెళ్లే మార్గం, తిరిగి బయటకు వచ్చే మార్గాలు, కంపార్టుమెంట్లు, క్యూ లైన్ల వెంబడి తోపులాటలు జరగకుండా సిసి కెమెరాలతో పర్యవేక్షించాలని, ఎక్కడైనా తోపులాట జరిగితే వెంటనే భద్రతా సిబ్బంది పరిస్థితిని నియంత్రించి, సాధారణస్థితికితీసుకువచ్చేలాచర్యలుతీసుకోవాలన్నారు.

ప్రసాదం తయారీ ప్రదేశంలో ఎటువంటి అపరిశుభ్రత లేకుండా చూడాలన్నారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివకిశోర్ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశికి శ్రీవారిని దర్శించుకునే భక్తుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

భద్రతను పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి సిసి కెమెరాల ద్వారా అన్ని ప్రదేశాలలో పరిస్థితిని పర్యవేక్షించాలని, ఎక్కడైనా అవాంఛనీయ సంఘటలను జరిగే అవకాశం ఉందన్న అనుమానం వచ్చినవెంటనే భద్రతా సిబ్బంది తక్షణమే స్పందించి అందుకునియంత్రణచర్యలుతీసుకోవాలన్నారు.

భక్తుల సంఖ్యకు తగిన విధంగా ప్రసాదాలు తయారీ ఉండాలని , అంతేకాక ప్రసాదం, సెల్ ఫోన్, లగేజి కౌంటర్లు పెంచాలన్నారు.

భక్తులను ముందుగా కంపార్ట్మెంట్ లలో ఉంచాలని, క్యూ లైన్లలో రద్దీ లేకుండా కంపార్ట్మెంట్ల నుండి భక్తులనుదర్శనానికిఅనుమతించాలన్న. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ ఏ ఒక్క భక్తుడికి అసౌకర్యం కలగకుండా గత సంవత్సరం కన్నా మెరుగ్గా ఏర్పాట్లు చేయాలన్నారు. శ్రీవారిని దర్శించుకునేందుకు ఆధ్యాత్మిక భావనతో వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గత సంవత్సరం 35 వేల మంది భక్తులు విచ్చేశారని, ప్రస్తుత ముక్కోటి ఏకాదశికి అంతకుమించి అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకునే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా ఏర్పాట్లను పరిశీలించవలసిందిగా కోరిన వెంటనే వచ్చి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ లకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేసారు.

**సందర్భంగా** క్యూ లైన్లు, కంపార్ట్మెంట్ లు, ఆలయం నుండి బయటకు వచ్చే మార్గాలు, పార్కింగ్, ఆలయంలో ఉత్తరద్వార దర్శనం వద్ద ఏర్పాట్లు లను ఎస్పీ, ఎమ్మెల్యేతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఆర్డీఓ రమణ, డిఎంహెచ్ఓ డా. పి .జె. అమ ృతం, డిఎస్పీ శ్రావణ్ కుమార్, ట్రైనీ ఐపిఎస్ జయ శర్మ, దేవాలయ బోర్డు ఛైర్మన్ ఆలయ అనువంశిక ధర్మకర్త ఎస్.వి. ఎన్ . ఎన్. నివృతరావు ఈఓ ఎన్ .వి.ఎస్. ఎన్ . మూర్తి, ఈఈడి . వి. భాస్కర్, తహసీల్దార్ జె.వి.సుబ్బారావు, ఎంపిడిఓ ప్రకాష్, సర్పంచ్, పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ఇంతియాజ్ ను పరామర్శించిన టీజేయు జిల్లా అధ్యక్షులు షానూర్

**యాదాద్రి భువనగిరి జిల్లా (డిసెంబర్ 29)జనసముద్రం న్యూస్**




భువనగిరి:-ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్ట్ ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ ఇంతియాజ్ త్వరగా కోలుకోవాలని భగవంతుడుని కోరుకున్నారు.వారితోపాటు ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖాజా ఫసి ఒద్దీన్,జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వల్లాపూర్ గ్రామ నూతన సర్పంచ్ పొనగంటి శ్వేతకు సన్మానం



**ఎల్కతుర్తి డిసెంబర్ 29 ,(జనసముద్రం)**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో నీ ఎంపీడీవో కార్యాలయంలో వల్లాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పొనగంటి శ్వేతను ఎంపీడీవో విజయ్ కుమార్ ఘనంగాసన్మానించారు.నూతనంగా ఎన్నికైన ఎల్కతుర్తి మండల సర్పంచులు, గ్రామ కార్యదర్శులతో ఎంపీడీవో విజయ్ కుమార్ మొట్టమొదటి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా గ్రామ పాలన, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందాల్సిన మౌలిక సదుపాయాలపై దిశానిర్దేశం చేశారు.అనంతరం వల్లాపూర్ గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేతను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రసాదరావు, ఎంపీఓ రవి,వల్లాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీన్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాజ్ పూర్ లో నర్సరీ పనులు ప్రారంభించిన సర్పంచ్ సంతోష శ్రీనివాస్



**యాదాద్రి భువనగిరి జిల్లా (డిసెంబర్.29)జనసముద్రం న్యూస్**

భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో 2025 - 26 సం గాను నర్సరీలో మొక్కలు పెంపకానికి పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్,వార్డుమెంబర్స్,మండల ఏ పి ఓ బాలస్వామి,పంచాయితీ కార్యదర్శి నరేందర్,ఫీల్డ్ అసిస్టెంట్ రామస్వామి జి.పి సిబ్బంది పాల్గొన్నారు.

